



మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

RNI: APTEL/2020/79173 జాతీయ తెలుగు దినపత్రిక

www.swarnasagaram.com

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 83 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | ఆదివారం 5 ఏప్రిల్ 2026 | వెల : 2-00




## మైనారిటీలపై దాడి చేస్తున్న వారితో కేరళ సీఎం విజయన్‌కు సంబంధాలు

- కేరళలోని అలప్పుజలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం
- ఈ క్రమంలో అధికార ఎల్‌డీఎఫ్, బీజేపీపై తీవ్ర విమర్శలు
- ఈ రెండు పార్టీల మధ్య అవగాహన ఉందని ఆరోపణలు


2



## ఇరాన్‌తో చెల్లింపు సమస్యలేవీ లేవు

- కొన్ని నెలలకు సరిపడా చమురు నిల్వలు ఉన్నాయి
- గుజరాత్ నుంచి చైనాకు ఇరాన్ చమురు నౌక డైవర్ట్
- ఈ ప్రచారం శుద్ధ అబద్ధమని భారత్ స్పష్టీకరణ
- చమురు నౌకల గమ్యస్థానాల్లో మార్పులు సర్వసాధారణమని వెల్లడి

# గడువు మీరొద్దు..
# నాణ్యత తగ్గొద్దు



- అమరావతి పనుల్లో జాప్యంపై గుత్తేదారు సంస్థలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం
- కఠిన చర్యలదాకా పరిస్థితి తెచ్చుకోవద్దని హితవు
- 'రాజధాని పనుల్లో కొన్ని సంస్థలు లక్ష్యానికంటే బాగా వెనుకబడ్డాయి
- పనుల నాణ్యతలో తేడా వచ్చినా, సీరియస్‌నెస్ లేకపోయినా చర్యలు తప్పవు.
- 'మీ నిర్లక్ష్యం వల్ల మీకు నష్టమే కాదు, ప్రభుత్వానికీ చెడ్డపేరు వస్తోంది
- రాజధానిలో శాంతిభద్రతల నిర్వహణ సరిగ్గా లేదన్న భావన ప్రజల్లో కలుగుతుంది
- రాజధానిలో ఎప్పుడేం జరుగుతుందా? ఎప్పుడు బురదజల్లుదామా అని విపక్షం కాచుక్కూర్చుంది
- అగ్నిప్రమాద ఘటనలపై తీవ్ర అసంతృప్తి
- అధికారులు, కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులతో సమీక్ష

**స్వర్ణసాగరం అమరావతి**

రాజధాని నిర్మాణ పనుల్లో జాప్యం చేస్తున్న గుత్తేదారు సంస్థల ప్రతినిధులపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నిసార్లు చెప్పినా సీరియస్‌నెస్ రావడం లేదని, ఇకపై లక్ష్యానికి తగ్గట్టు పనులు చేయకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అమరావతి పనుల పురోగతిపై ముఖ్యమంత్రి శనివారం ఉండవల్లిలోని క్యాంప్ కార్యాలయంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, ఉన్నతాధికారులతో కలిసి అధికారులు, గుత్తేదారు సంస్థల ప్రతినిధులతో సమీక్షించారు. 'రాజధాని పనుల్లో కొన్ని సంస్థలు లక్ష్యానికంటే బాగా వెనుకబడ్డాయి. పనుల నాణ్యతలో తేడా వచ్చినా, సీరియస్‌నెస్ లేకపోయినా చర్యలు తప్పవు. పరిస్థితి అంతదాకా తెచ్చుకోవద్దు' అని మందలించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అనుకున్న సమయానికి నిర్మాణాలు పూర్తి కావాల్సిందేనని స్పష్టంచేశారు. రాజధానిలో వరస అగ్ని ప్రమాదాలు, నిర్మాణ సామగ్రి కాలిపోవడంపై తీవ్రంగా మండిపడ్డ సీఎం.. తగిన రక్షణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కంపెనీలకు లేదా అని నిలదీశారు. ఇటీవలి అగ్ని ప్రమాదాలు, ఆనక నిర్మాణ సంస్థల ప్రతినిధులు స్పందించిన తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మీ నిర్లక్ష్యం వల్ల మీకు నష్టమే కాదు, ప్రభుత్వానికీ చెడ్డపేరు వస్తోంది. రాజధానిలో శాంతిభద్రతల నిర్వహణ సరిగ్గా లేదన్న భావన ప్రజల్లో కలుగుతుంది. రాజధానిలో ఎప్పుడేం జరుగుతుందా? ఎప్పుడు - మిగతా 3లో

## కేరళలో వచ్చేది ఎన్‌డీఏ ప్రభుత్వమే

- ఎల్‌డీఎఫ్‌కు ఇప్పటికే కౌంట్‌డౌన్ ప్రారంభమైంది
- కేరళలో ప్రధాని మోదీ ఎన్నికల ర్యాలీ
- ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ కూటమిలపై విమర్శల జల్లు
- శబరి రైలు ప్రాజెక్టును ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం ఆలస్యం చేయడంతో తిరువళ్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారు

2



## మావిగన్ రాజధానిని అంగీకరిస్తున్న ప్రజలు

- చంద్రబాబు అమరావతి దోపిడీ ప్రతిపాదన..!
- గ్రోత్ ఇంజిన్‌గా మచిలీపట్నం పోర్టు నిర్మాణం చేపట్టాం
- దాని కొనసాగింపే మావిగన్ ప్రతిపాదన
- అప్పుల భారం లేని గ్రోత్ ఇంజిన్‌గా అభివృద్ధి
- చంద్రబాబు అవినీతి కోసం మంచి గ్రోత్ కారిడార్‌ను విస్మరిస్తున్నారు
- ఈ మూడు నగరాలు అభివృద్ధి చెందడం బాబుకు ఇష్టంలేదు
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి



**స్వర్ణసాగరం అమరావతి**

రాష్ట్ర రాజధాని విషయంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన మావిగన్ కాన్సెప్ట్ మంచి ప్రతిపాదన అని, సీఎం చంద్రబాబు చెప్పే అమరావతి దోచుకోనే ప్రతిపాదన అని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. ఆయన శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రూ.2 లక్షల కోట్ల అప్పుతో అమరావతి కట్టే బదులు, మావిగన్ పేరుతో ప్లాన్--బీ గురించి జగన్ చెబితే, నిస్సిగ్గుగా ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో తాము మూడు ప్రాంతాల్ని అభివృద్ధి చేస్తామని చెబితే, దాన్ని మూడు ముక్కలాట అంటూ రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్ని అవమానిస్తున్నారని తెలిపారు. ఆయన ఇంకా ఏమన్నారంటే.. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వం మీద ఆర్థిక భారం ఉండకూడదన్నది వైఎస్ జగన్ ఉద్దేశం. ప్రజలపై భారం లేని గ్రోత్ ఇంజిన్ కావాలని చెప్పారు. జగన్ ఇప్పుడు చెప్పిన ప్లాన్ బీ కూడా కొత్తదేమీ కాదు. కొన్ని నెలలుగా చెబుతూనే ఉన్నారు. అయితే పెద్దగా - మిగతా 3లో



## మీ రుణం తీర్చుకోవడం
# నా బాధ్యత

- సింధనూరులో మంత్రి లోకేశ్
- అభివృద్ధి విషయంలో తానెప్పుడూ రాష్ట్రప్రభుత్వంతో జతగా ఉంటా
- అభివృద్ధికి ఊతమిస్తాం: కేంద్ర మంత్రి కుమారస్వామి

**స్వర్ణసాగరం సింధనూరు**

'మీ రుణం తీర్చుకోవడానికే నేను ఇక్కడికి వచ్చాను' అని కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా సింధనూరులో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. సింధనూరులో తెలుగువారి యాజమాన్యంలో నడుస్తున్న శ్రీకృష్ణదేవరాయ విద్యాసంస్థను కేంద్రం సైనిక్ స్కూలుగా మార్చింది. కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్.డి.కుమారస్వామి, రక్షణశాఖ సహాయ మంత్రి సంజయ్‌సేథ్‌తో కలిసి ఈ స్కూలు ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు లోకేశ్ శనివారం ఉదయం సింధనూరు వచ్చారు. స్థానిక కమ్మవారి సంఘం తమ కల్యాణమండపంలో ఏర్పాటుచేసిన ఎన్టీ రామారావు కాంస్యవిగ్రహాన్ని ఆవిష్కరించి అభిమానులను ఉద్దేశించి మాట్లాడారు. "మా నాన్నగారు చంద్రబాబును.. గత పాలకులు అక్రమ కేసులతో రాజమహేంద్రవరం జైల్లో పెట్టారు. అప్పట్లో మీరు మాకు అండగా నిలిచారు. సింధనూరు నుంచి రాయచూరు వరకూ.. గంగావతి, బళ్లారి ఇలా ప్రతిచోటా పెద్దఎత్తున - మిగతా 2లో



## పుదుచ్చేరికి రాష్ట్ర హోదా

- పేదలకు ఉచిత విద్యుత్.. విజయ్ హామీల వెల్లువ
- కాంగ్రెస్, బీజేపీలు పుదుచ్చేరికి రాష్ట్ర హోదా కల్పించలేదు
- దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఉచిత విద్యుత్
- ప్రతీ కుటుంబానికి 25లక్షల వైద్య బీమా
- పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో విజయ్

2

# కేరళలో వచ్చేది ఎన్‌డీఏ ప్రభుత్వమే

కేరళలో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వ నిష్క్రమణకు కౌంట్‌డౌన్ ప్రారంభమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎన్నికల తర్వాత కేరళలో అతిపెద్ద మార్పు జరుగుతుందని, బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పతనంతిట్ట జిల్లాలోని తిరువళ్లలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. కేరళ అభివృద్ధికి అవినీతి, మతతత్వం రెండు అతిపెద్ద అవరోధాలని ఈ సందర్భంగా చెప్పారు. శబరి రైలు ప్రాజెక్టును ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం ఆలస్యం చేయడంతో తిరువళ్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ప్రధాని ఆరోపించారు. కేరళకు అపారమైన సామర్థ్యం ఉన్నప్పటికీ, అభివృద్ధి పరుగులో ఇతర రాష్ట్రాల కంటే వెనుకబడి ఉందని పేర్కొన్నారు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ ప్రభుత్వాలు సరైన శ్రద్ధ చూపకపోవడం వల్ల కేరళ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు అధ్వాన్నంగా ఉన్నాయని మోదీ ఆరోపించారు. కేరళలో బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులు తొలగిపోతాయని చెప్పారు. పశ్చిమాసియాలో పరిస్థితిపై కాంగ్రెస్ అనవసర ఆందోళనలు రేకెత్తిస్తోందని ప్రధాని విమర్శించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కంటే ఎన్?డీఏ ప్రభుత్వం కేరళ అభివృద్ధి కోసం ఐదు రెట్లు అధికంగా నిధులు ఖర్చు చేసిందని వివరించారు.



"నేను ఇంతకు ముందు కూడా ఇక్కడికి వచ్చాను. కానీ ఈసారి మార్పు గాలులు మరో దిశలో వీస్తున్నాయి. కేరళ ప్రజల మూడ్ మారినట్టు కనిపిస్తోంది. కేరళలో అతిపెద్ద మార్పు జరగబోతోంది. ఏప్రిల్ 9న పోలింగ్ జరుగుతుంది. మే 4న దశాబ్దాల దుష్పరిపాలన అంతం కానుంది. ఎల్డీఎఫ్ ప్రభుత్వ నిష్క్రమణకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. కేరళలో మొదటిసారిగా బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాబోతోంది."

**కాంగ్రెస్ రెచ్చగొట్టే వ్యాఖ్యలతో- కేరళ ప్రజల ప్రాణాలకు ముప్పు**

తనను రాజకీయంగా దెబ్బతీయడం కోసం, పశ్చిమాసియా దేశాలతో భారత్?కు ఉన్న సంబంధాలను చెడగొట్టేలా కాంగ్రెస్ రెచ్చగొట్టే వ్యాఖ్యల చేస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలకు కేవలం ఎన్నికల్లో గెలవడం తప్ప మరో ధ్యాస ఉందని విమర్శించారు.

"నేను ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పాలని అనుకుంటున్నాను. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ భారతీయుల రక్షణ, ముఖ్యంగా పశ్చిమాసియాలో ఉన్న కేరళ ప్రజల భద్రత మా ప్రథమ ప్రాధాన్యత. వారిని రక్షించే బాధ్యతను నేను తీసుకుంటాను" అని ఎన్?డీఏ ర్యాలీలో ఆయన పేర్కొన్నారు. "గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న లక్షలాది మంది కేరళ ప్రజలతోపాటు, యుద్ధం కారణంగా ఇరాన్ సహా ఇతర ప్రాంతాల్లో చిక్కుకుపోయిన గోవా, తమిళనాడు సహా ఇతర రాష్ట్రాల మత్స్యకారుల గురించి కూడా మోదీ ప్రస్తావించారు. మేము వారందరినీ సురక్షితంగా తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. కానీ కాంగ్రెస్? పార్టీకి దీని గురించి పట్టదు. పశ్చిమాసియా దేశాలతో భారత సంబంధాలు దెబ్బతీసేలా, అనవసర భయాందోళనలను సృష్టించేలా కాంగ్రెస్ ప్రకటనలు చేస్తోంది. ఇదంతా కేవలం నాపై రాజకీయ దాడులు చేయడానికే. వారికి కేవలం రాజకీయం, అధికారం మీదే కాంక్ష ఉంది. భారత ప్రజల పట్ల వారికి ఎలాంటి పట్టింపు లేదు. వాళ్లు కేరళ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారు. దీనికి వాళ్లు కేరళ ప్రజలకు, దేశానికి క్షమాపణ చెప్పాలి" అని మోదీ పేర్కొన్నారు.

ఇంతకుముందు వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ, ప్రధాని మోదీని ఉద్దేశిస్తూ ఆయన పిరికివాడు అని విమర్శించారు. తనను తాను రక్షించుకునేందుకు ఆయన అమెరికా, ఇజ్రాయెల్ ముందు తలవంచారని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే మోదీ కాంగ్రెస్?పై విరుచుకుపడ్డారు. "లక్షలాది మంది కేరళవాసులు పశ్చిమాసియాలో పనిచేస్తున్నారు. అయినా కాంగ్రెస్ నేతలు బాధ్యతారాహిత్యంగా ప్రకటనలు చేస్తూ, వారి భద్రతను ప్రమాదంలో పడేస్తున్నారు. పశ్చిమాసియాలో నివసిస్తున్న భారతీయులను ప్రమాదంలోకి నెట్టే వ్యాఖ్యలు చేయవద్దని నేను కాంగ్రెస్? నేతలను కోరుతున్నాను. గల్ఫ్ దేశాలతో మా ప్రభుత్వానికి ఉన్న బలమైన సంబంధాలే ఈ కష్టకాలంలో మన ప్రజలను రక్షించడానికి సహాయపడుతున్నాయి" అని అన్నారు.

## పుదుచ్చేరికి రాష్ట్ర హోదా



పుదుచ్చేరికి పూర్తి స్థాయి రాష్ట్ర హోదాను సాధించడానికి నూటికి నూరు శాతం కృషి చేస్తామని టీవీకే అధినేత విజయ్ హామీ ఇచ్చారు. కేంద్రంలో దశాబ్దాలుగా అధికారంలో ఉన్నప్పటికీ, కాంగ్రెస్, బీజేపీలు పుదుచ్చేరికి రాష్ట్ర హోదా కల్పించలేదని విజయ్ గుర్తు చేశారు. పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన విజయ్, డీఎంకే-కాంగ్రెస్ కూటమిపై విమర్శలు గుప్పించారు. తమిళనాడు మాదిరిగానే పుదుచ్చేరిలోనూ అది ఒక గందరగోళ కూటమిగా మారిందంటూ ఎద్దేవా చేశారు. టీవీకే అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పుదుచ్చేరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని విజయ్ వాగ్దానం చేశారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతీ కుటుంబానికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతీ కుటుంబానికి 25లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తామని వివరించారు. పుదుచ్చేరి యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెన్స్ అండ్ ఆర్ట్సను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## ఇరాన్‌తో చెల్లింపు సమస్యలేవీ లేవు



ముడి చమురు దిగుమతుల విషయంలో ఇరాన్‌తో ఎలాంటి చెల్లింపు సమస్యలూ లేవని భారత పెట్రోలియం, సహజ వాయువు శాఖ స్పష్టం చేసింది. భారతీయ చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) ఇరాన్ సహా విదేశీ సప్లయర్ల నుంచి నిరంతరాయంగా ముడి చమురును కొంటున్నాయని వెల్లడించింది. రాబోయే కొన్ని నెలల అవసరాలకు సరిపడా ముడి చమురు సప్లైలను భారత్ ఇప్పటికే నిర్ధరించుకుందని తెలిపింది. ఈమేరకు పెట్రోలియం, సహజ వాయువు శాఖ శనివారం ఒక ట్వీట్ చేసింది. ఇరాన్‌తో భారత్‌కు చెల్లింపు సమస్యలు తలెత్తాయంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అబద్ధమని స్పష్టం చేసింది.

**చెల్లింపు సమస్య వల్లే నౌక దారి మళ్లించారనే వార్త అవాస్తవం**

ఇరాన్ చమురుతో భారత్‌లోని వాదినార్ (గుజరాత్) వైపు వస్తున్న ట్యాంకరును, మార్గం మధ్యలోనే చైనాకు దారి మళ్లించినట్టుగా జరుగుతున్న ప్రచారాన్ని భారత పెట్రోలియం శాఖ ఖండించింది. భారత్‌కు వచ్చిన చమురు ట్యాంకర్ మరో దేశానికి (చైనాకు) డైవర్ట్ చేయడం గత ఏడేళ్లలో ఇదే తొలిసారి అని, చెల్లింపు సమస్య వల్లే ఈవిధంగా జరిగిందనే ప్రచారం పూర్తి అవాస్తవమని తేల్చి చెప్పింది. వాణిజ్యపరమైన ప్రయోజనం, నిర్వహణపరమైన సౌలభ్యం ప్రాతిపదికన చమురు పరిశ్రమలు అనుసరించే ప్రమాణాలను పట్టించుకోకుండా ఈ ప్రచారం చేశారని భారత్ విమర్శించింది. ఇరాన్‌కు చెల్లింపులు చేసే విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి అవాంతరాలూ లేవని పేర్కొంది.

**చమురు నౌకల గమ్యస్థానాల్లో మార్పులు సర్వసాధారణం**

"ఇరాన్ సహా 40కిపైగా దేశాల నుంచి భారత్ ముడి చమురును కొనుగోలు చేస్తోంది. భారత్‌లోని రిఫైనరీలు వాణిజ్య అంశాలను ప్రాతిపదికగా తీసుకొని పూర్తి సౌలభ్యంతో విదేశాల నుంచి చమురును కొంటున్నాయి. చమురు నౌకల గమ్యస్థానాల్లో మార్పులు జరగడం అనేది సర్వసాధారణ విషయం. నిర్వహణపరమైన, వాణిజ్యపరమైన కారణాలతో కొన్నిసార్లు చమురు నౌకల బిల్ ఆఫ్ లేడింగ్‌లో తాత్కాలిక పోర్టుల వివరాలను పొందుపరుస్తారు. అయితే వాణిజ్య ప్రయోజనం, నిర్వహణ సౌలభ్యాలను బట్టి ఆయా నౌకలను మార్గంమధ్యలోనే మరోచోటుకు మళ్లిస్తుంటారు. ముడి చమురు వాణిజ్యం ఎలా జరుగుతుందనే అంశాన్ని పక్కన పెట్టి ఓ చమురు నౌకపై వదంతులను వ్యాప్తి చేశారు. ఇరాన్ నుంచి 44వేల టన్నుల ఎల్‌పీజీతో సీ బర్డ్ నౌక ఏప్రిల్ 2న మంగళూరుకు చేరుకుంది. ప్రస్తుతం దాని నుంచి ఎల్‌పీజీని డిశ్చార్జ్ చేసే ప్రక్రియ జరుగుతోంది" అని భారత పెట్రోలియం, సహజ వాయువు శాఖ వెల్లడించింది.

**2019లో బంద్ : మళ్లీ ఇప్పుడు ఓపెన్**

వాస్తవానికి భారత్, ఇరాన్‌ల చమురు వాణిజ్యానికి దశాబ్దాల చరిత్ర ఉంది. ఇరాన్ లైట్ క్రూడ్, ఇరాన్ హెవీ క్రూడ్ రకాల ముడి చమురును భారత్ ఎక్కువగా కొనుగోలుచేసేది. ఒకానొక దశలో భారతదేశ చమురు దిగుమతుల్లో ఇరాన్ వాటా 11.5 శాతం దాకా ఉండేది. 2018 నాటికి ఇరాన్ నుంచి ప్రతిరోజు 5.18 లక్షల బ్యారెళ్ల ముడి చమురును భారత్ కొనుగోలు చేసేది. కానీ 2018లో ఇరాన్‌పై అమెరికా కఠిన ఆంక్షలు అమల్లోకి వచ్చాక పరిస్థితులు మారాయి. 2019 మే నుంచి చమురు కోసం ఇరాన్‌కు భారత రిఫైనరీల ఆర్డర్లు ఆగిపోయాయి. దీంతో 2019 జనవరి- మే నాటికి ఇరాన్ నుంచి భారత్‌కు చమురు సప్లై ప్రతిరోజు 2.68 లక్షల బ్యారెళ్లకు తగ్గిపోయింది.

ఇరాన్‌కు బదులుగా పశ్చిమాసియాలోని గల్ఫ్ దేశాలు, అమెరికాకు చమురు ఆర్డర్లను భారత రిఫైనరీలు పెంచాయి. 2026 ఫిబ్రవరి 28న ఇరాన్, అమెరికా- ఇజ్రాయెల్ యుద్ధం మొదలయ్యాక యావత్ ప్రపంచంలో ఇంధన సంక్షోభం మొదలైంది. దీంతో గత నెలలోనే ఇరాన్ చమురుపై ఆంక్షలను అమెరికా తాత్కాలికంగా(30 రోజులు) ఎత్తేసింది. 2026 ఏప్రిల్ 19 వరకు ఇరాన్ నుంచి చమురు కొనే దేశాలపై ఎలాంటి ఆంక్షలూ ఉండవు. అందుకే ఇప్పుడు ఇరాన్ చమురునూ భారత రిఫైనరీలు కొంటున్నాయి. ఇరాన్ నుంచి 6 లక్షల బ్యారెళ్ల ముడిచమురుతో గుజరాత్‌లోని వదినార్‌కు బయలుదేరిన చైనా నౌక పింగ్ షున్‌ను మార్గం మధ్యలోనే చైనాకు డైవర్ట్ చేశారనే ప్రచారం జరిగింది. ఈ ప్రచారాన్ని భారత సర్కారు ఖండించింది.

# 'ధర్మదామ్'లో ఎన్నికల హీట్

కేరళం అసెంబ్లీ ఎన్నికల వేళ అందరి దృష్టి 'ధర్మదామ్' నియోజకవర్గంపైనే నెలకొంది. రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ మూడోసారి ఇక్కడి నుంచి పోటీలో ఉండడమే ఇందుకు ప్రధాన కారణం. గతంలో 2016, 2021లో ఈ స్థానంలో పోటీ చేసి గెలిచిన ఆయన మూడోసారి విజయ ఢంకా మోగించి నయా చరిత్ర సృష్టించాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో ధర్మదామ్ విశేషం ఏంటి? విజయన్ ప్రత్యర్థులెవరు? ఎవరి అవకాశాలు ఎలా ఉన్నాయో చూద్దాం!

**వామపక్షాల కంచుకోట!**

2008లో ధర్మదామ్ అసెంబ్లీ? నియోజకవర్గం ఏర్పడింది. ఇది కేరళలోని కన్నూర్ జిల్లాలో ఉంది. ఈ నియోజరవర్గంలో ఎనిమిది పంచాయతీలు ఉన్నాయి. 2011లో ఈ స్థానానికి తొలిసారి ఎన్నికలు జరగ్గా, అప్పుడు ఎల్‌డీఎఫ్ (లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్) అభ్యర్థి కేకే నారాయణన్ గెలుపొందారు. అప్పటి నుంచి ధర్మదామ్‌కు మూడుసార్లు ఎన్నికలు జరగ్గా మూడుసార్లు కూడా లెఫ్ట్ పార్టీనే విజయం సాధించింది. యూడీఎఫ్ (యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్) ఇక్కడ ఒక్కసారి కూడా నెగ్గలేకపోయింది. అలా గత 15ఏళ్లుగా ఈ నియోజకవర్గం? లెఫ్ట్ వింగ్?? పార్టీలకు కంచుకోటగా నిలుస్తోంది.

**హ్యాట్రిక్‌పై గురి!**

2016లో విజయన్ ఈ స్థానంలో ఎల్?డీఎఫ్? తరఫున తొలిసారి పోటీ చేశారు. అప్పుడు ?తన ప్రత్యర్థి మంబారమ్ దివాకరణ్ (కాంగ్రెస్)పై 36 వేలకు పైచిలుకు ఓట్ల మెజార్టీ సాధించి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్నారు. ఇక రెండోసారి 2021లో పోటీ చేసిన విజయన్ బంపర్ మెజార్టీలో జయకేతనం ఎగురవేశారు. ఈసారి సీ రఘునాథ్ (కాంగ్రెస్)పై 50వేలకుపై మెజార్టీతో నెగ్గారు. ఇప్పుడు మరోసారి ఇక్కడ్నుంచే పోటీలో నిలిచిన ఆయన హ్యాట్రిక్?పై కన్నేశారు.

**సానుకూల అంశాలు**

ఈ నియోజకవర్గం లెఫ్ట్ పార్టీలకు కంచుకోటగా ఉండడం ఎల్‌ఢీఎఫ్‌కు సానుకూలాంశం. అలాగే గత చరిత్ర వామపక్షాలకు అనుకూలంగా ఉండడం, విజయన్ స్వయంగా సీఎం అభ్యర్థి కావడం కూడా కలిసొచ్చేదే. ఇక గత పదేళ్లలో తమ ప్రభుత్వం చేసిన సంక్షేమం, ఇప్పుడు కొత్తగా మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలే ప్రధానంగా అధికార ఎల్‌డీఎఫ్ ముందుకెళ్తోంది. ఇక దేశంలో సీపీఐ (మార్క్సిస్ట్)లో అత్యంత ప్రభావితమైన నాయకులలో ఒకరిగా పేరున్న విజయన్ పనితీరుకు ఈ నియోజకవర్గం ఫలితాన్ని ఒక కొలమానంగా రాజకీయ విశ్లేషకులు చూస్తున్నారు!



**ప్రత్యర్థుల ఆశలు!**

సీఎం విజయన్?ను ఢీ కొట్టేందుకు కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ నుంచి వీపీ అబ్దుల్ రషీద్ బరిలో నిలిచారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటింగ్, స్థానికంగా ఉన్న సమస్యలు, యువత నిరుద్యోగం అనే అంశాలపై ఆశలు పెట్టుకుంది. మరోవైపు, బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కే రంజిత్‌ను తమ అభ్యర్థిగా ఖరారు చేసింది. డబుల్ ఇంజిన్ సర్కార్ అనే నినాదాన్ని ఎన్‌డీఏ ముందుకు తీసుకువెళ్తోంది.

అయితే ధర్మదామ్ అనగానే ఎల్‌డీఎఫ్- యూడీఎఫ్? మధ్య పోటీనే ఉండేది. కానీ ఈసారి బీజేపీ రేస్?లోకి దూసుకొచ్చింది. ఇటీవల తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో నెగ్గడం, 2024 లోక్?సభ ఎన్నికల్లో ఎన్?డీఏ తొలిసారి ఎంపీ సీటు కైవసం చేసుకోవడంతో బీజేబీ కూడా ఈ స్థానంపై ఆశలు పెట్టుకుంది. ఆ పార్టీ వరుసగా మూడు ఎన్నికల్లో ఓటు శాతం పెంచుకుంటూ వస్తోంది. ఈసారి ఎలాగైనా నెగ్గాలని పట్టుదలతో ఉంది. ఇందుకోసం జాతీయ స్థాయి నాయకులు ఇప్పటికే ప్రచారంలో పాల్గొంటున్నారు.

ఇక ఈసారి ఎలాగైనా ఎల్‌డీఎఫ్‌ను దెబ్బ కొట్టి ధర్మదామ్?లో తమకూ స్థానం ఉందని చూపించాలని యూడీఎఫ్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఈ పరిణామాలు చూస్తుంటే, గతంలో కంటే పోటీ ఇప్పుడు భిన్నంగా ఉండనుందని అర్థమవుతోంది. ఇక్కడి నుంచి విజయన్ రెండుసార్లు ఈజీగా నెగ్గినప్పటికీ ఈసారి ఈసారి త్రిముఖ పోటీ ఉందనడంలో సందేహం లేదు. శబరిమల బంగారం అంశం, మైనారిటీల ఓటు బ్యాంక్ కీలకం కానుంది.

**మరిన్ని విశేషాలు**

ఈ నియోజకవర్గంలో శాంతియుతంగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు ఎన్నికల సంఘం పటిష్ఠ ఏర్పాట్లు చేస్తోంది. ఈసీ ప్రకారం, ఈ నియోజకవర్గంలో మొత్తం 1,84,844 ఓటర్లు ఉన్నారు. ఇందులో అత్యధికంగా మహిళలు 99,179 మంది ఉండగా, పురుషులు 85,665 ఉన్నారు. 140 సీట్లు ఉన్న కేరళంలో ఈనెల 9న ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# మైనారిటీలపై దాడి చేస్తున్న వారితో కేరళ సీఎం విజయన్‌కు సంబంధాలు

దేశంలోని ఇతర ప్రాంతాలలో మైనారిటీలపై దాడి చేసే వ్యక్తులతో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు సంబంధాలున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. తన ఎన్నికల ప్రచారంలో శబరిమల అంశం గురించి ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడలేదని విమర్శించారు. బీజేపీ-ఎల్‌డీఎఫ్ మధ్య పొత్తు ఉందని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఎల్‌డీఎఫ్‌లో ఎవరూ ఉండరని పేర్కొన్నారు. సీపీఎం పార్టీ తన ప్రధాన సిద్ధాంతంపై రాజీ పడుతోందని విమర్శించారు. కేరళలోని అలప్పుజలో జరిగిన బహిరంగ సభలో ఈ మేరకు ఎల్‌డీఎఫ్, బీజేపీపై రాహుల్ మండిపడ్డారు.



**మేము విభేదించే భావజాలానికి అండగా లెఫ్ట్ ఫ్రంట్**

అలాగే తనతో వేదిక పంచుకున్న మాజీ సీపీఎం నాయకుడు జి. సుధాకరన్ గురించి రాహుల్ గాంధీ ప్రస్తావించారు. "ఈ వేదికపై ఒక మాజీ సీనియర్ వామపక్ష నాయకుడు (సుధాకరన్‌ను ఉద్దేశించి) ఉన్నారు. ఆయన ఇక్కడ కూర్చోవడానికి ఒక కారణం ఉంది. ఆయన ఆలోచనలు అకస్మాత్తుగా మారిపోలేదు. ఒక రాజకీయ పార్టీలో చాలా ఏళ్లు పనిచేశారు. సుధాకరన్ అవకాశవాదంతో ఇక్కడికి కాలేదు. ఎల్‌డీఎఫ్‌లో ఏదో మార్పు జరగడం వల్లే ఇక్కడ ఉన్నారు. ఎల్‌డీఎఫ్ చాలా ఏళ్లుగా మాకు ప్రత్యర్థిగా ఉంది. మేము వారితో పోరాడాం. ఇకపైనా పోరాడుతూనే ఉంటాం. కానీ చాలా ఏళ్లుగా మేము విభేదించే కొన్ని భావజాలాలకు వారు అండగా నిలబడ్డారు. " అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**'బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్, సీపీఎం మధ్య ఉన్న బంధం ప్రజలకు తెలుసు'**

ఎల్‌డీఎఫ్‌ను ఒక అదృశ్య హస్తం (బీజేపీ, మోదీని ఉద్దేశించి) నడిపిస్తోందని, అదే సీపీఎంలోని నాయకులను, కార్యకర్తలను కలవరపెడుతోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ అదృశ్య హస్తం మతతత్వమైనదని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని అంగీకరించదన్నారు. ప్రజలను విభజిస్తుందని, ద్వేషాన్ని వ్యాపింపజేస్తుందని తెలిపారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్, సీపీఎంల మధ్య ఉన్న సంబంధం కేరళలోని ప్రతి ఒక్కరికి తెలుసని అన్నారు. "లెఫ్ట్ ఫ్రంట్‌లోని చాలా మంది నాయకులు అవకాశవాదులు. కొంతమంది అవకాశవాద నాయకులు అధికారంలోకి రావడానికి ఏదైనా చేస్తారు. వారికి బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌ల నుంచి సహాయం అందినా పట్టించుకోరు. మరోవైపు, కొంతమంది ఎల్‌డీఎఫ్ కార్యకర్తలు సిద్ధాంతం కోసం ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నారు. వారు ద్రోహానికి, నిరాశకు, బాధకు గురయ్యారు. తమ పార్టీలో జరుగుతున్న పరిణామాల పట్ల చాలా కలత చెందుతున్నారు." అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

**మోదీపై రాహుల్ ఫైర్**

ప్రధాని నరేంద్ర మోదీపైనా రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. మోదీ తనపైనా, కాంగ్రెస్‌పైనా నిరంతరం మాటల దాడి చేస్తారని అన్నారు. అయితే, ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాన్ని ఎందుకు లక్ష్యంగా చేసుకోలేదని ప్రశ్నించారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లకు వ్యతిరేకంగా తాను చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా రాహుల్ గుర్తుచేసుకున్నారు. తనపై 38 కేసులు నమోదైనప్పటికీ తాను కేంద్ర ప్రభుత్వం ముందు ఎన్నడూ వెనకడుగు వేయలేదని తెలిపారు. "నేను బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌తో పోరాడుతాను. నాపై 38 కేసులు ఉన్నాయి. కేంద్రం నా ఇంటిని లాక్కుంది. నేను బెయిల్‌పై బయట ఉన్నాను. వారు నన్ను 55 గంటల పాటు విచారించారు. కానీ నేను ఎప్పుడూ కేంద్రంపై పోరాడడంలో వెనకడుగు వేయలేదు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిసారీ కాంగ్రెస్‌పై దాడి చేస్తారు. ఆయన కేరళ సీఎం విజయన్‌పై, ఆయన కుటుంబం ఎందుకు దాడి చేయరు?. మోదీ తన ప్రతి ప్రసంగంలో దేవుడు, మతం, దేవాలయాల గురించి మాట్లాడతారు. కానీ ఆయన కేరళకు వచ్చినప్పుడు ఎల్‌డీఎఫ్‌కు సహాయం చేయాలనే ఉద్దేశంతో అవన్నీ మర్చిపోతారు. నిజం ఏమిటంటే జాతీయ స్థాయిలో ఎల్‌డీఎఫ్ తనను ఎప్పటికీ సవాలు చేయదని మోదీకి తెలుసు. శబరిమల బంగారు దొంగతనం కేసు గురించి మోదీ ఎందుకు మాట్లాడలేదు" అని రాహుల్ పేర్కొన్నారు.

**డ్రగ్స్ రాజధానిగా కేరళ : రాహుల్ గాంధీ**

దేశంలోని వివిధ ప్రాంతాల్లో మైనారిటీలు విస్తృతంగా దాడులను ఎదుర్కొంటున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. కేరళకు చెందిన ఇద్దరు సన్యాసినులపై ఛత్తీస్‌గఢ్‌లో దాడి జరిగిందన్నారు. మణిపుర్‌లో చర్చిలను తగలబెట్టారని, ఈ పనులు చేస్తున్న వారితో ముఖ్యమంత్రి విజయన్‌కు సంబంధం ఉందని విమర్శించారు. ప్రధాని మోదీ, విజయన్ ఇద్దరూ చాలా కాలం అధికారంలో ఉన్న తర్వాత అహంకారులుగా మారారని, ప్రజలకు దూరమయ్యారని దుయ్యబట్టారు. కేరళ డ్రగ్స్ రాజధానిగా మారిందని, రాష్ట్రంలోని 75 శాతం వరి రైతులు అప్పుల్లో ఉన్నారని మండిపడ్డారు. ఈ ప్రాంతంలో ఒక కీలకమైన కొబ్బరి పీచు పరిశ్రమ నాశనమైందని, దాదాపు 1.3 లక్షల మంది కార్మికులకు పని లేదన్నారు.

**'ట్రంప్ ఆదేశాల మేరకే మోదీ పనిచేస్తారు'**

అమెరికాతో భారత్ చేసుకున్న వాణిజ్య ఒప్పందాన్ని కూడా రాహుల్ ప్రస్తావించారు. ఈ డీల్ దేశంలోని చిన్న రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆరోపించారు. పశ్చిమాసియా యుద్ధం వల్ల దేశంలో ఇంధన, గ్యాస్ కొరత ఏర్పడవచ్చని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుమతి లేకుండా భారత్ ఏ దేశం నుంచీ చమురు కొనలేదని ఎద్దేవా చేశారు. చమురు, గ్యాస్ ఎక్కడ కొనాలో చెప్పడానికి అసలు డొనాల్డ్ ట్రంప్ ఎవరని ప్రశ్నించారు. దేశ డేటాను అమెరికాకు అప్పగించారని, దేశీయ ప్రయోజనాలకు హాని కలిగించే విధంగా వ్యవసాయ రంగాన్ని సరళీకరించారని మోదీ సర్కార్‌పై మండిపడ్డారు. ప్రధాని మోదీ ట్రంప్ ఆదేశాల మేరకే పనిచేస్తారని, రాబోయే నెలల్లో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు భారీగా పెరుగుతాయని అన్నారు..

# గడువు మీరొద్దు.. నాణ్యత తగ్గొద్దు

-మొదటిపేజీ తరువాయి

బురదజల్లుదామా అని విపక్షం కాచుక్కూర్చుంది. వాళ్లు ప్రతిదీ రాజకీయం చేస్తున్నారు. చిన్న ఘటననూ భూతద్దంలో చూపిస్తారు. రాజధానిలో నిర్మాణ సామగ్రిని నేనే తగలబెట్టించానని ప్రచారం చేసినా ఆశ్చర్యం లేదు. మీ అజాగ్రత్త వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే సహించను' అని హెచ్చరించారు. నిర్మాణాల్లో జాప్యంపై ఎన్నిసార్లు హెచ్చరించినా కొన్ని సంస్థలు పట్టించుకోవడం లేదని, ప్రాజెక్టు మేనేజర్లుగా సరైన వ్యక్తుల్ని పెట్టుకోవడం లేదని ఏడీసీఎల్ ఛైర్‌పర్సన్ లక్ష్మీపార్థసారథి ప్రస్తావించారు. సీఎం స్పందిస్తూ ప్రాజెక్టు మేనేజర్లు సరిగ్గా లేక పనులపై ప్రభావం పడటాన్ని సహించబోమని స్పష్టంచేశారు.

**మీరంతా చరిత్రలో భాగస్వాములు..**

రాజధానిలో నిర్మాణాలను సకాలంలో పూర్తిచేసి ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తామని, దీన్ని దృష్టిలో ఉంచుకుని వేగం పెంచాలని సీఎం ఆదేశించారు. అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. 'గతంలో మీరు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి ఉండొచ్చు. ఈ పనులను కేవలం ఒక కాంట్రాక్ట్ వర్క్‌గా చూడొద్దు. చరిత్రలో భాగస్వాములం అవుతున్నామన్న భావనతో చేయాలి. అమరావతిని ఫ్యూచర్ సిటీగా రూపొందించాలన్న ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలుచేసి చూపాలి. నిర్మాణంలో నాణ్యత పాటించాలి. గ్రీన్‌ఎనర్జీ, ఆధునిక సాంకేతికతను వాడుకోవాల'ని సూచించారు. రాజధాని అమరావతి పనులపై క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి నారాయణ. సీఆర్డీయే, ఏడీసీ ఉన్నతాధికారులు, పనులు చేస్తున్న సంస్థల ప్రతినిధులు

**స్థానిక కార్మికుల్ని నియమించుకోండి**

నివాస భవనాలు, రహదారులు వంటి ప్రధాన మౌలిక వసతులు, ఎల్పీఎస్ లేఅవుట్లతో పాటు ఐకానిక్ భవనాలైన శాసనసభ, హైకోర్టు, సచివాలయం, హెచ్‌ఓడీ టవర్ల నిర్మాణ పురోగతిని ముఖ్యమంత్రి సమీక్షించారు. 'ఇప్పటి వరకు రూ.50,943 కోట్ల విలువైన పనులు మొదలయ్యాయి. 20 వేల మంది కార్మికులు, నిపుణులు పనిచేస్తున్నార'ంటూ అధికారులు వివరించారు. కాంట్రాక్టు సంస్థల వారీగా చేపట్టిన నిర్మాణాలు, పురోగతిని సీఎం ముందుంచారు. కార్మికుల కొరతను సీఎం దృష్టికి తేగా, స్థానికంగా నైపుణ్యమున్న వారితో పనులు చేయించాలని సూచించారు. 5,580 యంత్రాలు అవసరం కాగా, ప్రస్తుతం 3,767 యంత్రాలు పనిచేస్తున్నాయని అధికారులు తెలిపారు.

**ఆలోచనలు పంచుకోండి**

వారం, నెలవారీ లక్ష్యాలు పెట్టుకుని పనిచేయాలని సీఎం ఆదేశించారు. 'నిర్దేశించుకున్న లక్ష్యాలు, ప్రస్తుత పురోగతిని బట్టి చూస్తే వారానికి రూ.941 కోట్ల విలువైన పనులు చేయాలి. వచ్చే వర్షాకాలంలో ఇబ్బందులు ఎదురుకావొచ్చు. కాబట్టి, ఇప్పుడే వేగం పెంచాలి. ఎక్కువ ప్రాజెక్టులు చేపట్టిన నిర్మాణ సంస్థలు మరింత దృష్టి సారించాలి. రాజధాని నిర్మాణానికి నిధుల కొరత లేద'ని తెలిపారు. అమరావతి ప్రతిష్ఠను పెంచేందుకు అనుసరించాల్సిన విధానాలపై ఆలోచనలుంటే పంచుకోవచ్చని ఆహ్వానించారు.

**ఇసుక, గ్రావెల్ గ్రీన్‌ఛానల్‌లో..**

రాజధాని పనులకు ఇసుక, గ్రావెల్ సరఫరాలో ఇబ్బందుల్లేకుండా చూడాలని, వాటి కొరత వల్ల పనులు జాప్యం కావొద్దని చంద్రబాబు ఆదేశించారు. కృష్ణా జిల్లా కలెక్టర్ సానుకూలంగా ఉన్నా, అటవీ అధికారులు సహకరించకపోవడం వల్ల గ్రావెల్‌కి ఇబ్బంది తలెత్తుతోందని అధికారులు చెప్పగా, సీఎం ఆగ్రహించారు. రాజధాని పనులకు కావాల్సిన ఇసుక, గ్రావెల్ గ్రీన్‌ఛానల్ ద్వారా వెళ్లాలని, ఎవరి ఒత్తిళ్లకూ తలొగ్గద్దని స్పష్టంచేశారు. ఈ విషయంలో ఎవరైనా ఇబ్బందులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, కృష్ణా, గుంటూరు జిల్లాల కలెక్టర్లతో మాట్లాడాలని సూచించారు.

# శనగకు 'ధరా'ఘాతం.. రైతును ఆదు'కొనే'వారేరి!

అమరావతి

చంద్రబాబు సర్కారు నిర్వాకం శనగ రైతుల పాలిట శాపంగా మారింది. కేంద్రం అనుమతులతో ఏర్పాటు చేసిన శనగ కొనుగోలు కేంద్రాలు మూణ్నాళ్ల ముచ్చటగా మారాయి. గతేడాది నిల్వలతో పాటు ఈ ఏడాది పంట దిగుబడిలో కనీసం 15 శాతం కూడా కొనకుండానే కూటమి సర్కారు కొనుగోలు కేంద్రాలను మూసివేసింది. మార్కెట్‌లో ధర లేక.. కొనేవారు కానరాక రైతులు గగ్గోలు పెడుతున్న తరుణంలో ధరల స్థిరీకరణ నిధి ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సిన టీడీపీ కూటమి ప్రభుత్వం అదనపు అనుమతుల పేరిట కేంద్రానికి లేఖలు రాస్తూ నాటకాలాడుతోంది.



**దక్కే ధర రూ.4,900లోపే..**

ఈ ఏడాది రబీలో 10.30 లక్షల ఎకరాల్లో శనగ పంటను రైతులు సాగు చేశారు. 4.57 లక్షల టన్నుల దిగుబడులొస్తాయని అంచనా. క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ.5,650 కాగా.. మార్కెట్‌లో రూ.4,600 నుంచి రూ.4,900 మధ్య మాత్రమే చెల్లిస్తున్నారు. గతేడాది ధర లేకపోవడంతో దాదాపు 2 లక్షల టన్నులకు పైగా శనగలు కోల్డ్ స్టోరేజీల్లో మూలుగుతుండగా, ఈ ఏడాది పంట మార్కెట్‌కు రావడం మొదలైంది. కనీసం ఈ ఏడాదైనా ధరల స్థిరీకరణ నిధి ద్వారా మార్కెట్‌లో జోక్యం చేసుకుని మద్దతు ధరకు శనగ పంటను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులంతా ఆశగా ఎదురు చూశారు. కానీ.. కేంద్రంపై భారం నెట్టేసి.. చంద్రుబాబు ప్రభుత్వం చేతులు దులుపుకునే పనిలో నిమగ్నమైంది.

**అర్థంతరంగా కొనుగోలు కేంద్రాలు మూసివేత**

ఫిబ్రవరి నెలాఖరులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను పంట పూర్తిగా మార్కెట్‌కు రాకుండానే మూసివేశారు. కేంద్రం 94,500 టన్నుల సేకరణకు అనుమతివ్వగా, కేవలం 84 వేల టన్నులు మాత్రమే సేకరించిన చంద్రబాబు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను అర్ధంతరంగా మూసివేసింది. మరోవైపు ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధుల సిఫార్సుల మేరకు టీడీపీ సానుభూతిపరుల నుంచి మాత్రమే సేకరించారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటివరకు 30--40 శాతం పంట మాత్రమే మార్కెట్‌కు వచ్చింది. గతేడాది నిల్వలతో కలిపితే దాదాపు 4.50 లక్షల టన్నులకు పైగా నిల్వలు రైతుల వద్ద పేరుకుపోయాయి. ఎప్పుడు కొనుగోలు చేస్తారని రైతులు అడుగుతుంటే.. ప్రభుత్వం నుంచి కనీస స్పందన రావడం లేదు. పైగా ఈ బాధ్యత తనది కాదన్నట్టుగా అదనపు సేకరణకు అనుమతి ఇవ్వాలంటూ కేంద్రానికి లేఖ రాసి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపేసుకుంటోంది. అదనపు కొనుగోళ్లకు అనుమతి కోరుతూ కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాసినట్టు వ్యవసాయ శాఖమంత్రి కె.అచ్చెన్నాయుడు ప్రకటించారు. ఇలా లేఖలతోనే రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తోందే తప్ప రైతులను ఆదుకునే దిశగా చర్యలు తీసుకోవడం లేదని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి.

## మీ రుణం తీర్చుకోవడం నా బాధ్యత

-మొదటిపేజీ తరువాయి

బయటకొచ్చి నిరసనలు వ్యక్తం చేసి మా కుటుంబానికి బాసటగా నిలిచారు. ఈ రోజు ఆ రుణం తీర్చుకునే అవకాశంగానే ఈ కార్యక్రమాన్ని భావిస్తున్నా. మీ అందరి అండ వల్లే భారీ మెజారిటీతో గెలిచాం. దాని ఫలితమే నేడు నేను మీ ముందు నిలబడ్డాను. ఎన్నో ఏళ్ల కింద వలస వచ్చిన ఇక్కడి ప్రవాసాంధ్రులకు కర్ణాటక సొంత తల్లి లాంటిది" అన్నారు.

అభివృద్ధి విషయంలో తానెప్పుడూ రాష్ట్రప్రభుత్వంతో జతగా ఉంటానని కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి అన్నారు. ఇక్కడి రైతులు ఆశిస్తున్న నవలి జలాశయం కోసం అందరం కలిసి పనిచేద్దామన్నారు. రక్షణశాఖ సహాయ మంత్రి సంజయ్‌సేథ్ మాట్లాడుతూ రక్షణశాఖలో దేశాన్ని మహత్తర స్థానంలో నిలపాలనేది ప్రధాని మోదీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఆలోచన అని, ఆ దిశలో వారు విజయవంతమైన ప్రయాణం చేస్తున్నారని ప్రశంసించారు. దేశ రక్షణలో సైనిక్ స్కూళ్ల పాత్ర చాలా గొప్పదన్నారు.

వేదిక వద్ద నిర్వాహకులు లోకేశ్‌కు ప్రత్యేక ఆసనం వేశారు. పక్కన కేంద్రమంత్రి కుమారస్వామి మామూలు కుర్చీలో కూర్చున్నారు. ఇది చూసిన లోకేశ్ తనకూ మామూలు కుర్చీనే వేయాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్రమంత్రి బోసురాజు, విశాఖపట్నం ఎంపీ భరత్, రాయచూరు, కొప్పళ ఎంపీలు కుమారనాయక్, రాజశేఖర హిట్నాళ్, ఎమ్మెల్యేలు బాదర్లి హంపనగౌడ, ఎమ్మెల్సీ బసనగౌడ బాదర్లి, మాజీ మంత్రి నాడగౌడ, సింధనూరు కమ్మ సంఘం అధ్యక్షుడు బూరుగుపల్లి శ్రీహర్ష పాల్గొన్నారు.

## మావిగన్ రాజధానిని అంగీకరిస్తున్న ప్రజలు

-మొదటిపేజీ తరువాయి

చర్చలోకి రాలేదు. ఆ ఉద్దేశంతోనే ఈ కారిడార్‌కు మావిగన్ అని పేరు పెట్టారనుకుంటున్నా. ఇలాంటి పేర్లు దేశంలో అనేక గ్రోత్ కారిడార్లకు ఉన్నాయి. నోయిడా అసలు పేరు.. 'న్యూ ఒఖలా ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ'. పేర్లు ముఖ్యం కాదు. వాటి వెనక ఉద్దేశాలు చూడాలి. జగన్ రాయలసీమలో రాజధాని పెట్టమన్నాడా? మచిలీపట్నం -- విజయవాడ -- గుంటూరులో పెట్టమంటే చంద్రబాబుకు మంట ఎందుకు? మచిలీపట్నాన్ని గ్రోత్ ఇంజిన్‌గా అభివృద్ధి చేసేందుకు జగన్ పోర్టు నిర్మాణం చేపట్టారు.

మావిగన్ ప్లాన్ కూడా దానికి కొనసాగింపే. ఒక మంచి గ్రోత్ కారిడర్‌ను చంద్రబాబు తన అవినీతి కోసం విస్మరిస్తున్నారు. ఈ మూడు నగరాలు కలవడం బాబుకు ఇష్టం లేదు. గతంలో పశ్చిమ బైపాస్‌ను అడ్డుకున్నాడు. తూర్పు బైపాస్ రాకుండా అడ్డుకుంటున్నాడు. మా ప్రభుత్వం వచ్చాక ఈ మూడు సిటీలు బాగా అభివృద్ధి చెందాయి. ఇక్కడ రాజధాని పెడితే చాలా తక్కువ ఖర్చుతో మరింత అభివృద్ధి చెందుతుంది. అప్పుల భారం ఉండదు. జగన్ చేసిన ఈ ఆచరణాత్మక ప్రతిపాదనపై ఈ మూడు నగరాలు సహా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, మేధావులు చర్చిస్తున్నారు. మంచి ప్రతిపాదన అని అంగీకరిస్తున్నారు. మా పార్టీ నాయకులంతా మద్దతు పలుకుతున్నారు. మా పార్టీ నాయకులు వ్యతిరేకించారన్నది దుష్ప్రచారమే. అమరావతికి కులం రంగు పులిమిందీ చంద్రబాబే. రేణుకాచౌదరి పార్లమెంటులో కమ్మరావతి అంటే టీడీపీ నుంచి ఎవరైనా ఖండించారా? పైగా ఆ మాట అన్నందుకు రాజ్యసభలో గ్యాలరీ నుంచి లోకేశ్ ఆమెకు ధన్యవాదాలు చెప్పారు.

**అమరావతి ఇప్పట్లో కాదని బాబే చెబుతున్నారు**

బాబు ప్రణాళికతో అమరావతి సజీవ నగరంగా నిలుస్తుందా? ఉద్యోగాలొస్తాయా? అప్పుల భారం లేని సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టుగా ఎప్పుడు మారుతుంది? అమరావతి ఇప్పట్లో పూర్తి కాదని చంద్రబాబే చెబుతున్నారు. 2047 అని చెప్తున్నారంటే దాని అర్థం అదే. అప్పటి వరకూ అమరావతిని లాగి ఖజానాను పిండాలన్నది వారి ప్లాన్. పన్నుల ద్వారా రాజధానికి ఆదాయం వస్తుందన్న వాదనా అసంబద్ధమైనది. అప్పుల ద్వారా నిర్మాణాలు, పైగా కంపెనీలకు రాయితీలు. రూపాయి ఖర్చు చేసి, 10 పైసలు పొందడాన్ని ఆదాయం అంటారా? ఆ పది పైసలు కూడా కాంట్రాక్టర్ల రాయితీకే సరిపోతుంది. అమరావతిలో ప్రభుత్వ భూములు ఎప్పుడు అమ్ముతాడు? హైదరాబాద్‌లో ఉన్న రేటు రావడానికి ఎంత కాలం పడుతుంది? చంద్రబాబువన్నీ మభ్యపెట్టే మాటలే.

**ఇదీ నయా రాయ్‌పూర్ వాస్తవ పరిస్థితి**

చత్తీస్‌గఢ్ రాజధాని నయా రాయ్‌పూర్‌లో ఉద్యోగులు, సిబ్బంది ఇప్పటికీ రాయ్‌పూర్ నుంచే రాకపోకలు చేస్తున్నారు. రాయ్‌పూర్ కోసం ఆ ప్రభుత్వం చేసిన అప్పు రూ.1500 కోట్లు మాత్రమే. అదీ తీర్చేశారు. అక్కడ చేసిన ఖర్చు రూ.7 వేల కోట్లు కాగా, ప్రభుత్వానికి మైనింగ్ ద్వారా రూ.18 వేల కోట్ల ఆదాయం వచ్చింది. ఆర్థిక, వాణిజ్య కార్యకలాపాలు బలంగా ఉన్న చోట రాజధాని వస్తే ఇలా అన్ని రకాల ఉపయోగం. అదే ఇక్కడ అమరావతిలో విచ్చలవిడిగా వేల కోట్ల అప్పు చేస్తున్నారు. చత్తీస్‌గఢ్‌లో కూడా వికేంద్రీకరణ దిశలో ఆ రాష్ట్ర హైకోర్టును బిలాస్‌పూర్‌లో పెట్టారు. ఇక్కడ వికేంద్రీకరణ పెద్ద తప్పుగా దుష్ప్రచారం చేశారు.

**అమరావతి రైతులకూ అన్యాయం చేశారు**

చంద్రబాబు అమరావతి రైతులకూ అన్యాయం చేశారు. ఇప్పటికీ రైతుల సమస్యలు కొలిక్కి రాలేదు. దీనికి చంద్రబాబు బోనులో నిలబడి సంజాయిషీ ఇవ్వాలి. అమరావతి ద్వారా ఆయన రాష్ట్రానికి గుదిబండ తయారు చేశాడు.

**అమరావతి సంబరాలను ప్రజలు, అధికారులు పట్టించుకోలేదు**

అమరావతి బిల్లును పార్లమెంట్ ఆమోదిస్తే రాష్ట్రమంతా సంబరాలకు పిలుపునివ్వడం సిగ్గుచేటు. అమరావతి పేరుతో రాష్ట్రాన్ని నిలువు దోపిడీ చేస్తున్న చంద్రబాబుకు ఇలాంటి హంగామా కొత్తేమీ కాదు. రూ.2 లక్షల కోట్ల అప్పుతో కూడా సాధ్యం కాని అమరావతిపై సంబరాలు చేయాలని ఇతర ప్రాంతాలకు చెప్పడం అన్యాయం. అమరావతి సంబరాల పిలుపును ప్రజలు తిరస్కరించారు. అధికారులకు, ఉద్యోగులకు ఆదేశాలు ఇచ్చినా వారు కూడా పట్టించుకోలేదు.

## టీటీడీ ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు అనర్హుడు

రాసలీలల బీఆర్ నాయుడు రాచపుండులా మారారని వైఎస్సార్‌సీపీ శ్రేణులు ధ్వజమెత్తాయి. టీటీడీ ఛైర్మన్‌గా ఆయన అనర్హుడని, ఆయనను తక్షణం పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశాయి. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్రవ్యాప్తంగా శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలతో పాటు, ఇతర దేవాలయాల్లో కార్యకర్తలు నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడికి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. బీఆర్ నాయుడు రాసలీలలు వెలుగులోకి వచ్చినా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకోకపోవటంపై వైఎస్సార్‌సీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు బీఆర్ నాయుడిని వెనకేసుకువస్తున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌ల తీరుపై మండిపడ్డారు.

**టీ20 ప్రపంచ కప్**

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులు, నెటిజన్ల విమర్శలనూ చంద్రబాబు పట్టించుకోవడం లేదని వైఎస్సార్‌పీపీ మండిపడింది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వ్యవహారశైలిపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని .. భక్తుల విశ్వాసాలను దెబ్బతీసే విధంగా టీటీడీలో జరుగుతున్న పరిణామాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి.. బీఆర్ నాయుడును వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్లకార్డులు ప్రదర్శించి నినాదాలు చేశారు. పవిత్ర క్షేత్ర బాధ్యత అందరి బాధ్యతని, హైందవ ధర్మానికి క్యాన్సర్‌లా ప్రమాదకారిగా పరిణమించిన బీఆర్ నాయుడిని తక్షణం తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోనూ హైందవ, తిరుమల తిరుపతి పరిరక్షణ కోసం ప్రత్యేక పూజలు చేశారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ తూర్పు, విజయవాడ పశ్చిమ, మైలవరం, తిరువూరు, జగ్గయ్యపేట, నందిగామ, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు వేంకటేశ్వస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కొబ్బరి కాయలు కొట్టి బీఆర్ నాయుడికి వ్యతిరేకంగా నినాదాలుచేశారు. కృష్ణాజిల్లా పామర్రులోని ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం బీఆర్ నాయుడికి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. గుంటూరు జిల్లాలోని గుంటూరు, తెనాలి, ప్రత్తిపాడు, మంగళగిరి, తాడికొండ నియోజవకర్గాల్లోనూ నాయకులు, కార్యకర్తలు గుడుల్లో ప్రత్యేక పూజలు చేశారు. పల్నాడు, బాపట్ల జిల్లాలోనూ నేతలు బీఆర్ నాయుడికి వ్యతిరేకంగా గళమెత్తారు. ప్రత్యేక పూజల అనంతరం నిరసన వ్యక్తం చేశారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని నెల్లూరు, సర్వేపల్లి, నెల్లూరు రూరల్, కోవూరు, ఆత్మకూరు, కావలి, ఉదయగిరి, గూడురు నియోజకవర్గాల్లోని ఆలయాల్లో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. బీఆర్ నాయుడు టీటీడీ ఛైర్మన్‌గా అనర్హుడని నాయకులు నినదించారు. ప్రకాశం జిల్లా దర్శి, సంతనూతలపాడు, కనిగిరి, అద్దంకి, కొండపి, యర్రగొండపాలెం, మార్కాపురం, కందుకూరు తదితర నియోజకవర్గాల్లోని ఆలయాల్లో వైఎస్సార్‌సీపీ నేతలు పూజలు చేశారు. బీఆర్ నాయుడికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు నియోజకవర్గాల్లోని వేంకటేశ్వస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నేతలు నిర్వహించారు. బీఆర్‌నాయుడికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఏలూరు జిల్లా కైకలూరు, దెందులూరు, నూజివీడు, పోలవరం, ఉంగుటూరు, చింతలపూడి, ఏలూరు నియోజకవర్గాల్లోనూ నిరసన కార్యక్రమాలు జరిగాయి.

## విదేశాలకు వెళ్లొచ్చిన అర్చకులకు.. గర్భాలయంలో అర్చకత్వానికి అనుమతి లేదు

అమరావతి




విదేశీయానం చేసిన అర్చకులు దేవస్థానాల ప్రధాన గర్భాలయాల్లోకి ప్రవేశించి, పూజలు నిర్వహించడానికి వీల్లేదంటూ దేవాదాయ శాఖ (ధార్మిక పరిషత్), శృంగేరి శారదా పీఠం జారీ చేసిన మార్గదర్శకాలను అమలు చేయాలని దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్‌ను హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు మార్చి 30న ఉత్తర్వులిచ్చారు. ఈ అంశానికి సంబంధించి దేవాదాయ శాఖ 2010 నవంబరు 10న జారీ చేసిన సర్క్యులర్, శృంగేరి శారదా పీఠం జగద్గురువులు మహాతీర్థ భారతీస్వామి 2024 డిసెంబరు 20న విడుదల చేసిన 'ప్రామాణిక'ను అమలు చేయడం లేదంటూ విజయవాడ శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన శ్రీచక్ర నవావరణ అర్చన పారాయణదారు డీఎస్‌ఎస్‌ఎస్ సుబ్రహ్మణ్యం సోమయాజి వ్యాజ్యం దాఖలు చేశారు. పిటిషనర్ తరఫు న్యాయవాది కేఆర్ శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ.. విదేశీయానం చేసిన అర్చకులను నిబంధనలకు విరుద్ధంగా దేవస్థానాల్లోని ప్రధాన గర్భాలయాల్లో పూజలు చేసేందుకు అనుమతిస్తున్నారన్నారు. ధార్మిక పరిషత్ సర్క్యులర్, శారదాపీఠం ప్రామాణిక ప్రకారం అర్చకులకు విదేశాలకు వెళ్లడానికి అనుమతి లేదని తెలిపారు. ఎవరైనా వెళ్లాల్సిందేనని పట్టుబడితే అనుమతి ఇవ్వవచ్చని, తిరిగి వచ్చాక వారిని ఆలయం వెలుపల జరిగే పూజలు, వ్రతాలకు మాత్రమే అనుమతిస్తారని వెల్లడించారు. భారతీస్వామి ప్రామాణిక ప్రకారం.. రోజూ త్రికాల సంధ్యావందనం, గురు ఉపదేశ మంత్ర జపం, వేద అధ్యయనం, ఆహార నియమాలు, కఠిన ఆధ్యాత్మిక క్రమశిక్షణ పాటించిన వారు గర్భాలయాల్లో పూజలు చేసేందుకు అర్హులని వివరించారు. విదేశాలకు వెళ్లినవారు, సంప్రదాయాలకు విరుద్ధంగా ముఖ క్షవరం, జుట్టు కత్తిరించుకున్న వారు గర్భాలయంలో పూజలు చేయడానికి వీల్లేదని ప్రామాణిక చెబుతోందన్నారు. దీనిపై దేవాదాయ శాఖ తరఫు న్యాయవాది స్పందిస్తూ.. సర్క్యులర్, ప్రామాణికలను అనుసరిస్తామన్నారు.

స్వర్ణసాగరం



# “వైభవంగా “శ్రీకంఠం” “ చుండి”కుటుంబాల వివాహ “సందడి”





తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చ్ 4

సీనియర్ పాత్రికేయులు వల్లూరు మాధవరావు మేనకోడలు శ్రీకంఠంరుక్మిణి వీరాంజనేయులు(మెకానికల్ ఇంజనీర్) కుమార్తె “సాయిలత” హైదరాబాద్ వాస్తవ్యులు చుండి శ్రీలక్ష్మి కనక రాఘవరావు (విశ్రాంత స్టేట్ బ్యాంక్ మేనేజర్) కుమారుడు“హరి సాయి కౌశిక్” వివాహం శుక్రవారంహైదరాబాద్ శివం రోడ్డు అహోబిలం మఠం లో వేదమంత్రాల ఆశీర్వచనాలతో నాదస్వర సంగీత గానామృతాల మధ్య వైభవంగా వివాహ వేడుకలు జరిపారు ఈ వేడుకలకు కుటుంబీకులు బంధుమిత్రులు ఆత్మీయులు కుటుంబ సమేతంగా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# “విద్యార్థులకు చదువుల తల్లి సరస్వతీదేవి “ఆశీస్సులు” పుష్కలంగా ఉండాలి సరస్వతీ పూజ

## వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఉపసర్పంచ్ సుధారాణి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 4

విద్యార్థులకు చదువుల తల్లి సరస్వతి దేవి ఆశీస్సులు మెండుగా ఉండాలని గ్రామ ఉప సర్పంచ్ చావా సుధారాణి పేర్కొన్నారు శుక్రవారం మండలంలోని సౌత్ఆములూరు మోడల్ పాఠశాలలో సరస్వతి దేవి పూజపాఠశాల వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సుధారాణి తన సందేశంలో విద్య యొక్క ప్రాధాన్యతను వివరించడంతోపాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం కృషిని అభినందించారు. పాఠశాల హెచ్ఎం ఎస్ వరప్రసాదరావు మాట్లాడుతూ సోమవారం



నుండి జరిగే ఎస్ ఏ బి2పరీక్షలను ప్రతి ఒక్కరు శ్రద్ధగావ్రాయాలన్నారు పాఠశాల ఉపాధ్యాయులు షేక్ అహ్మద్ భాష మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకరిస్తున్న గ్రామ పెద్దలకు దాతలకు పూర్వ విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకుఅభినందనలు తెలిపారుఈ సందర్భంగా




నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు వివిధ భంగిమలు విశేషఆకర్షణగా నిలిచాయి .ఈ కార్యక్రమంలోపాఠశాల వైస్ చైర్మన్ ఉపాధ్యాయులు కే వసంత లక్ష్మి కె ఎఫ్ సి విద్యుల్లత కే సునీత కమ్యూనిటీ మొబలైసర్ షేక్ సాదియా విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# మాలిక సదుపాయాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.

## ఎంపీడీవో నాగమణి.

ముత్తుకూరు.. స్వర్ణ సాగరం



గ్రామపంచాయతీలో మౌలిక సదుపాయాలు విషయంలో ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో నాగమణి అన్నారు. శనివారం ఎంపీడీవో విలేకరులతో మాట్లాడారు. నారికేళ్ళపల్లి ,డమ్మాయి పాళెం , పైనం పురం గ్రామాలకు డిప్యూటీ ఎంపీడీవో బి సుగుణ, దొరువుల పాళెం ,ఈపూరు ( రాజేష్, డిప్యూటీ తాసిల్దార్), మల్లూరు, పివి కండ్రిగ, దువ్వూరు వారి పాలెం( నాగమణి ఎంపీడీవో), కృష్ణపట్నం, నేలటూరు (హేమంత్ డిప్యూటీ ఎంపీడీవో) ,తాళ్లపూడి, మామిడిపూడి (శ్రీనివాసరావు, ఏ ఈ పంచాయతీరాజ్ శాఖ), పంటపాలెం( జోత్స్న రాణి , మండల అగ్రికల్చర్ ఆఫీసర్), పిడతాపోలూరు , ముసునూరు వారి పాలెం( స్వప్న తాసిల్దార్), పోలం రాజు గుంట , పొట్టెంపాడు( సిహెచ్ శివ భాస్కర్ రావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఎంపీపీ), వల్లూరు( ఏ కుమార్ , అసిస్టెంట్ ఇంజనీర్ , గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం), లను ప్రత్యేక అధికారులుగా నియామకం చేసినట్లు పేర్కొన్నారు. ముత్తుకూరు, బ్రహ్మదేవి గ్రామ పంచాయతీలకు నియమించబడిన విద్యాశాఖ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం మినహాయింపు ఇస్తుందని తమకు తెలిసినట్లు ఎంపీడీవో అన్నారు.

# మహేంద్ర కుటుంబానికి లక్ష రూపాయలు అందజేసిన దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 04



మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పొదిలి మహేంద్ర కుటుంబాన్ని పరామర్శించి పార్టీ ప్రకటించిన 1,00000/- లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని కనిగిరి వైసీపీ ఇంచార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మార్కాపురం రాయవరం వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో మరణించిన వెలిగండ్ల మండలం,చోడవరం గ్రామానికి చెందిన పొదిలి మహేంద్ర భార్య నాగమణి కుటుంబాన్ని పరామర్శించి, మనోధర్యాన్ని చెప్పి, ప్రగాఢ సానుభూతినీ తెలియజేసి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున జిల్లా అధ్యక్షులు , దర్శి ఎమ్మెల్యే శ్రీ డాక్టర్ బూచేపల్లి రెడ్డి గారి సూచన మేరకు 1,00000/-లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని నాగమణికి కనిగిరి వైఎస్ఆర్ సీపీ ఇంచార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి,వైసీపీ రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం, మేడం ఆదినారాయణ రెడ్డి,బొబ్బ గూడూరి బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభువు సజీవుడని పునరుత్థానుడనే సత్యాన్ని సమాజానికి చాటిచెప్పడమే రన్ ఫర్ జీసస్-షేక్ జలీల్ అహ్మద్

కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 4





యేసు ప్రభువు సజీవుడని పునరుత్థానుడనే సత్యాన్ని సమాజానికి చాటిచెప్పడమే రన్ ఫర్ జీసస్ అని టిడిపి నేత షేక్ జలీల్ అహ్మద్ అన్నారు.కోటలో శనివారం నిర్వహించిన అన్ని క్రైస్తవ సంఘాల ఐక్యత ర్యాలీ రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో కోట మండల టీడీపీ నేత షేక్ జలీల్ అహ్మద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ రన్ ఫర్ జీసస్ అనేది గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ సందర్భంగా, యేసుక్రీస్తు సిలువ మరణం, పునరుద్ధాన సందేశాన్ని చాటిచెప్పే అతిపెద్ద క్రైస్తవ పరివర్తన మరియు ఐక్యత ర్యాలీ అని అన్నారు.క్రైస్తవ సంఘాలన్ని సమైక్యంగా కలిసి యేసు క్రీస్తుకు శిలువ వేయడం క్రీస్తు పునరుత్థానం వంటి అంశాల ప్రాధాన్యతను తెలియజేప్పేందుకు ప్రతి యేటా నిర్వహించే ‘రన్ ఫర్ జీసస్’ కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తున్న క్రైస్తవ పెద్దల ఐక్యతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరుమలశెట్టి కోటేశ్వరరావు నౌషాద్ క్రైస్తవ పాస్టర్లు తదితరులున్నారు.

# నలగాంపల్లె గ్రామంలో గల శ్రీ ఎల్లమ్మ కోలాటం భజన బృందం కు మైక్ సెట్ వితరణ

బంగారుపాలెం.స్వర్ణసాగరం. ఏప్రిల్ 4



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండల పరిధిలోని నలగాంపల్లి గ్రామపంచాయతీ నందు గల శ్రీ ఎల్లమ్మ కోలాటం భజన బృందానికి 20వేల రూపాయల విలువగల సౌండ్ సిస్టం స్పీకర్ బాక్స్ మైక్ సెట్ లను విరాళంగా అందజేసిన బంగారు పాల్యం మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బుసా జనార్దన్ గౌడ్, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఈడిగా బీసీ సాధికార సమితి అధ్యక్షులు బుసా నాగరాజు గౌడ్, దినకర శెట్టి, సుబ్రహ్మణ్యం మాధవరావులు నేలగంపల్లి భజన బృందానికి మైక్ సెట్ తీసేందుకు వీరికి నలగాంపల్లి ఎల్లమ్మ కోలాటం భజన బృందం కృతజ్ఞతలు తెలిపారు

# జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని కొనసాగించాలి

## --వ్యవసాయ కార్మిక సంఘం

## జిల్లా కార్యదర్శి జీపిరామారావు

## ఏప్రిల్ 10 నుండి 12 వరకు జరుగు పాదయాత్రలు జయప్రదం చేయండి



కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 04

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఏప్రిల్ 10నుండి 12 వరకు అనంతపురం నుండి బండ్లపల్లి వరకు పాదయాత్ర జరుగుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి పి రామారావు తెలిపారు. పాదయాత్రకు సంబంధించిన గోడ పత్రికను శనివారం దర్శి చెంచయ్య భవన్ సిపిఐ కార్యాలయంలో విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ గ్రామీణ పేదలకు సంవత్సరానికి కనీసం వంద రోజులు పని కల్పించాలని ఉద్దేశంతో వామపక్ష పార్టీలు ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాలు పార్లమెంట్లో చట్టం తీసుకురావడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా గ్రామాల నుండి పట్టణాలకు వలసలు నివారించే ఉద్దేశంతో చట్టాన్ని తీసుకుని వస్తే నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చిన తర్వాత ఈ పథకానికి రాను రాను నిధులు తగ్గిస్తూ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు కొత్తగా వచ్చిన విబిజి రాంజీ పేరుతో చట్టాన్ని మార్చి పథకాన్ని పూర్తిగా ఎత్తివేయడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకున్నదని అన్నారు చట్టం అమలు అయితే ఉపాధి కూలీలు పనులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు ఆత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని ఏప్రిల్ పదవ తేదీ నుండి 12వ తేదీ వరకు అనంతపురం జిల్లా నుండి బట్లపల్లి వరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పాదయాత్రలో జరుగుతున్నాయని ఈ పాదయాత్ర కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య బి కే యం యు జాతీయ ప్రధాన కార్యదర్శి గురుజార్ సింగ్ కొరియా పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో వి మీరావలి జయంపు కోటయ్య మాలకొండయ్య అంద్రా కొండయ్య వెంకటేశ్వర్లు అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శుశ్రుత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఘనంగా 26 వార్షికోత్సవం

– కరస్పాండెంట్ విజయభాస్కర్ రెడ్డి



మనుబోలు, స్వర్ణసాగరం:

మనుబోలు లోని శుశ్రుత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శనివారం 26వ పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మ పాఠశాల 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని 26వ సంవత్సరంలోనికి అడుగుపెడుతుందన్నారు. మా వద్ద చదివిన విద్యార్థులు ఇప్పుడు డాక్టర్లు ఇంజనీర్లుగా స్థిరపడ్డారన్నారు. వారి పిల్లలు మా పాఠశాలలో చదువుతున్నారన్నారు. పాఠశాల ఆదరిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ మైథిలి మాట్లాడుతూ సిల్వర్ జూబ్లీ ఫంక్షన్ నిర్వహిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ప్రారంభించిన తొలి సంవత్సరంలోనే 100% ఉత్తీర్ణతను సాధించారన్నారు. గ్రామీణ ప్రాంతంలో తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. అనంతరం యువ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# ఎమ్మెల్యే సునీల్ ను సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన పల్లెమల్లు వెంకట కృష్ణారెడ్డి

కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 4



కోట మండలం గూడలి గ్రామంలో వెలసియున్న శ్రీ కామాక్షి సమేత శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం నందు ఈనెల 5వ తేదీ ఆదివారం నుండి 15వ తేదీ వరకు జరుగు శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ సంగమేశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవాలకు గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ను టిడిపి నాయకులు పల్లెమల్లు వెంకటకృష్ణారెడ్డి శనివారం గూడూరులో ఎమ్మెల్యే నివాసంలో ఆహ్వాన పత్రిక అందించి ప్రత్యేక ఆహ్వానం పలికారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎంతో ప్రాచీన చరిత్ర కలిగిన శ్రీ సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు అతిథిగా రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తప్పనిసరిగా బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కార్తీక్ స్వామి,మధు ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

# వినాయక స్వామి వారిని దర్శించుకున్న స్వర్ణ భారత్ ట్రస్ట్ చైర్మన్ దీపా వెంకట్



కాణిపాకం, స్వర్ణ సాగరం ఏప్రిల్ 4

గణనాథుని సేవలో స్వర్ణ భారత్ ట్రస్ట్ చైర్మన్ దీపా వెంకట్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కుమార్తె మరియు స్వర్ణ భారత్ ట్రస్ట్ చైర్మన్ దీప వెంకట్ , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని సేవలో కైకలూరు నియోజకవర్గం ఎంఎల్ఏ మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు



కాణిపాకం, స్వర్ణ సాగరం ఏప్రిల్ 4

కాణిపాక వినాయక స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు,కాణిపాకంశ్రీ వరసిద్ది వినాయక స్వామివారిని దర్శించుకున్న కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రివర్యులు కామినేని శ్రీనివాసరావు , స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## గణనాధుని సేవలో కేంద్ర హ్యూమన్ రైట్స్ కమిషనర్ సభ్యురాలు విజయభారతి సయానీ



కాణిపాకం, స్వర్ణ సాగరం ఏప్రిల్ 4

కాణిపాక స్వామివారిని దర్శించుకున్న కేంద్ర హ్యూమన్ రైట్స్ కమిషనర్. కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి వారిని దర్శించుకున్న కేంద్ర హ్యూమన్ రైట్స్ కమిషనర్ సభ్యురాలు ఎన్ హెచ్ ఆర్ సి విజయ భారతి సయానీ , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

## నేటి నుంచి వి.పి.ఆర్. పార్లమెంటరీ స్థాయి క్రికెట్ పోటీలు..



కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 4:

నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని ఈనెల 6వ తేదీ నుంచి వి.పి.ఆర్. పార్లమెంటరీ స్థాయి క్రికెట్ పోటీలు ఘనంగా ప్రారంభం కానున్నాయి. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ పోటీలకు సంబంధించిన గోడపత్రాలను బుచ్చిరెడ్డిపాలెం రూరల్ అధ్యక్షుడు బెజవాడ జగదీష్ యువతతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 19న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా దామరమడుగు వేదికగా ఈనెల 19 వరకు ఈ మెగా టోర్నీ నిర్వహించనున్నట్లు తెలిపారు. వి.పి.ఆర్. ఫౌండేషన్ సౌజన్యంతో అర్జున్ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ పోటీల్లో విజేతలకు భారీ నగదు బహుమతులు అందించనున్నారు. ప్రథమ బహుమతిగా లక్ష రూపాయలు, ద్వితీయ బహుమతిగా 75 వేలు, తృతీయ బహుమతిగా 50 వేలు, మరియు నాలుగో బహుమతిగా 25 వేల రూపాయలు అందజేస్తామన్నారు. అలాగే అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బెస్ట్ బ్యాట్స్‌మెన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ విజేతలకు ఒక్కొక్కరికి 10 వేల రూపాయల చొప్పున ప్రోత్సాహకాలు ఉంటాయని వెల్లడించారు. క్రీడాకారులు క్రమశిక్షణతో ఆడి తమ నైపుణ్యాన్ని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 4.

నాయుడుపేట పూతలపట్టు జాతీయ రహదారి మార్గంలో నెలబల్లి క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు సమాచారం మేరకు శ్రీ కాళహస్తి పట్టణం, బహుదూర్ పేట ప్రాంతానికి చెందిన సుబ్రహ్మణ్యం గోపి అనే ఇద్దరు వ్యక్తులు శుక్రవారం చిల్లకూరు మండలం, కనుపూరులో దైవ దర్శనం ముగించుకుని తిరిగి మోటర్ బైక్ లో శ్రీకాళహస్తికు బయలుదేరారు. మార్గం మధ్యలో నెలబల్లి క్రాస్ రోడ్డు వద్ద ముందు వెళుతున్న ఆటోను వెనుక నుంచి ఢీకొనడం జరిగింది. ఈ ప్రమాదంలో సుబ్రహ్మణ్యం, గోపి లకు తీవ్ర గాయాలైనాయి. స్థానికులు చికిత్సల నిమిత్తము క్షతగాత్రులను శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు. రుయా వైద్యశాలలో చికిత్సలు పొందుతూ పరిస్థితి విషమించడంతో సుబ్రహ్మణ్యం మృతి చెందాడు. మృతునికి భార్య సునీత ముగ్గురు పిల్లలు ఉన్నారు.

# వేడిమి కారణంగా కలిగే వ్యాధులపై అవగాహన మండల స్థాయి చర్యలు ప్రారంభం

ఐరాల ఏప్రిల్ 4

మండలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో వేడి సంబంధిత వ్యాధులను నివారించేందుకు వైద్య శాఖ అప్రమత్తమైంది. కాణిపాకం వైద్యాధికారి రాజేశ్వరి , ఐరాల వైద్యాధికారి పూర్ణలత , ఎం.పి.డి.ఓ చంద్రశేఖర్ , డిప్యూటీ ఎం.పి.డి.ఓ. వరప్రసాద్ లతో కలిసి మండల టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.వేడిమి వ్యాధుల లక్షణాలు,అత్యధిక దాహం, తలనొప్పి, తల తిరగడం, అలసట, వాంతులు, చెమటలు అధికంగా రావడం లేదా పూర్తిగా ఆగిపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన పరిస్థితుల్లో స్పృహ కోల్పోవడం (హీట్ స్ట్రోక్) సంభవించవచ్చు.జాగ్రత్తలు ఎండలో బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ లేదా తలపాగా వాడాలి తేలికపాటి, పలుచని బట్టలు ధరించాలి.ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు తీసుకోవాలి.మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు ఎండలో తిరగడం నివారించాలి పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.పని చేసే వారు విరామాలు తీసుకుంటూ నీరు తాగాలి.ఓఆర్ఎస్ ద్రావణం తయారీ విధానం ఒక లీటరు మరిగించి చల్లార్చిన నీటిలో ఒక ప్యాకెట్ ఓఆర్ఎస్ పొడి కలిపి బాగా కలపాలి. ఇది 24 గంటలలోపు వినియోగించాలి.

**మండల స్థాయి చర్యలు...**ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా మండలంలోని అన్ని కార్యాలయాలు, బస్ స్టాండ్లు, పాఠశాలలు మరియు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. గ్రామస్థాయిలో ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా అవగాహన కార్యక్రమాలు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేపట్టాలని సూచించారు.వైద్యాధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, వేడి కారణంగా అస్వస్థత అనిపిస్తే వైద్య సిబ్బందిని,కాణిపాకం ప్రాథమిక ఆరోగ్యంను ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి ఆర్ నాయుడు ను వెంటనే తొలగించాలి.

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. ఏప్రిల్ 4

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలో పూతలపట్టు నియోజవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో,తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా బి.ఆర్.నాయుడు ను వెంటనే తొలగించాలని మండల వైఎస్సార్సీపీ శ్రేణులు శనివారం డిమాండ్ చేశారు.పాలేరు హైవే లో ఉన్న సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్,హిందువుల దేవదేవుడు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా బి.ఆర్ నాయుడు ను వెంటనే తొలగించాలని,రాస లీలలు,అనైతిక కార్యక్రమాలకు పాల్పడిన బి.ఆర్.నాయుడు చైర్మన్ గా వెంటనే దిగిపోవాలని అలాంటి వ్యక్తి మీద ఎలాంటి చర్యలు చంద్రబాబు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని సునీల్ కుమార్ వ్యాఖ్యానించారు.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలు దెబ్బతింటున్న కూడా కూటమి ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని,తిరుమల పవిత్రతను కాపాడి బి.ఆర్ నాయుడు ను వెంటనే తొలగించాలని వైఎస్సార్సీపీ డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమం లో బంగారుపాళ్యం మండల వైయస్సార్సిపి పార్టీ కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి,మాజీ ఎమ్మెల్యే లలితా కుమారి,రాష్ట్ర పాల ఏకరి విభాగం అధ్యక్షులు ఎం. బి. కుమార్ రాజా,వైస్ ఎం పిపి శిరీష్ రెడ్డి, ఐరాల పూతలపట్టు



తవణంపల్లి యాదమరి కన్వీ నర్లు బుజ్జి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, హరి రెడ్డి, మనోహర్ రెడ్డి,సీనియర్ నాయకులు ప్రకాష్ రెడ్డి,థామస్,జ్యోతీశ్వరిరాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి హరీష్,నియోజకవర్గం రైతు అధ్యక్షులు పాలాక్షిరెడ్డి,నియోజకవర్గ పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు ఓబుల్ రెడ్డి,బంగారుపాళ్యం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజా, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షాకీర్,బంగారుపాళ్యం మండల ఐటి విభాగం కార్యదర్శి యస్వంత్ రెడ్డి,పూతలపట్టు,తవణంపల్లి యువజన విభాగం అధ్యక్షులు నవీన్ రెడ్డి, అభిషేక్ రెడ్డి,యువ నాయ కులు సాయిరెడ్డి,నవీన్,నాయకులు. సుధాకర్ రెడ్డి,హరి ,కుట్టి రాయల్,రఘు, కుమారస్వామి, విజయ్,ముభారక్, ఖాదర్, తెలగం నాగభుషణం, జగదీష్ ,చిన్నా, సోమయాజులు, రవి,సతీష్,స్థానిక నాయకులు శివా రెడ్డి, వంశీ ,హర్ష,రాకేష్,రాకే ష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ వారు క్రిస్టియన్స్ కమ్యూనిటీకి శవపేటిక అందచేత.

రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఆదవరం నాగురయ్య.





స్వర్ణ సాగరం (నాయుడుపేట )ఏప్రిల్ 04.

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని ఏఎల్ సీఎం హై స్కూల్ ఆవరణలో ట్రినిటీ హాస్పిటల్ యాజమాన్యం ఆర్థిక సహాయంతో రోటరీ క్లబ్ వారు నాయుడుపేట మండలంలోని క్రిస్టియన్స్ కమ్యూనిటీకి ఉచితంగా శవపేటిక అందజేయడం జరిగింది. శనివారం ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగురయ్య మాట్లాడుతూ నాయుడుపేట రోటరీ క్లబ్ తరపున నాయుడుపేట చుట్టుపక్క ప్రాంతాలలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం కూడా జరిగింది.రోటరీ క్లబ్ వారు ప్రాధాన్యత ఇచ్చే అంశాలు విద్య, వైద్యం, ఒంటరి,మహిళలకు ఆర్థిక అభివృద్ధికి చేయుతను ఇవ్వడమే కాకుండా అజెండాగా పెట్టుకొని ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.ఇప్పటికే చుట్టుపక్క ప్రాంతాలలో పేద విద్యార్థులకు 7000 జతలు బట్టలు కూడా ఇవ్వటం జరిగిందినీ అదేవిధంగా కొన్ని స్కూళ్లలో రేకుల షెడ్లు వేయించడం నీటి వసతి ఏర్పాటు చేయటం,నిరుపేద విద్యార్థులకు వాళ్ళ చదువు నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు.అందులో భాగంగా ఇప్పటి వరకు నాయుడుపేట మండలంలో క్రిస్టియన్స్ కమ్యూనిటీకి శవపేటక లేదని నాయుడుపేట మండలంలోని అన్ని చర్చి పాస్టర్స్ విజ్ఞాపక మేరకు ఈ శవపేటిక ఇవ్వడం జరిగిందనీ అన్నారు.ఈ కార్యక్రమాలు ఇంత విజయవంతంగా పేద ప్రజలకు అందుతున్నాయి అంటే దానికి మూల కారణం దాతలు యొక్క సహకారం మా రోటరీ క్లబ్ సభ్యులు యొక్క ఐక్యత కృషి అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.పాస్టర్స్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ చేస్తున్న ఈ సాయం కేవలం ఒక వస్తువును అందించడం కాదు; ఇది మరణించిన వారికి ఇచ్చే కడపటి గౌరవం అని ఆ బాధలో ఉన్న కుటుంబాలకు మీరు ఇస్తున్న ఒక గొప్ప భరోసా అని మానవత్వం అంటే ఏమిటో,తోటి మనిషి కష్టంలో ఎలా స్పందించాలో మీరు ఆచరణలో చేసి చూపిస్తున్నారన్నారు. మీ ఈ సేవా దృక్పథం మరెందరికో స్ఫూర్తిదాయకం.ఈ గొప్ప కార్యాన్ని తలపెట్టిన రోటరీ క్లబ్ సభ్యులందరికీ, సహకరించిన నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్యకు మా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము అని దేవుని ఆశీస్సులు మీపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాము అంటు ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా రామయ్య అనే 35 సంవత్సరాల వికలాంగునకు వారి కుటుంబ పోషనార్థం తోపుడు బండి అర్థించగా సిరి ఫర్నిచర్ యజమాని రోటరీ క్లబ్ సెక్రటరీ బట్టా సుబ్రహ్మణ్యం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మరియు సభ్యుల ఆధ్వర్యంలో బండి కొనుగోలుకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయుడుపేట క్రైస్తవ సామాజిక వర్గాలకు ప్రముఖులు వినయ్ కుమార్,ఎస్ నిక్సన్, పీ ప్రవీణ్,ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగూరయ్య,సెక్రటరీ సుబ్రహ్మణ్యం,రోటరీ వ్యవస్థాపక సభ్యులు రామచంద్ర రెడ్డి,హెచ్ సుబ్రహ్మణ్యం,మునగాల కృష్ణారావు,ప్రమీల దేవి, కుసుమకుమారి, రామ్మోహన్,ఉదయ శంకర్,శంకర్ లాల్,పిహెచ్ఎఫ్.హరిబాబు బికిరణ్ కుమార్,చంద్రశేఖర్ శేఖర్ మరియు పెద్దలు నాగేశ్వరరావు పాల్గొన్నారు

## గర్భవతులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ



పూతలపట్టుస్వర్ణ సాగరం ఏప్రిల్ 4

పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ శనివారంపోలవరం సచివాలయం శిరసాగరం గ్రామంలో జరుగు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం తనిఖీ చేసి గర్భవతుల సమతుల ఆహారం గురించి ఆకుకూరలు బాగా తినాలి క్రమం తప్పకుండా ఆసుపత్రికి వెళ్లి చికిత్సలు చేయించుకోవాలి టీకాలు తప్పకుండా వేసుకోవాలి. కాన్పుకు ఆసుపత్రికి వెళ్లాలని 108 అంబులెన్స్ ను తప్పకుండా సద్వినియోగంచేసుకోవాలని తెలిపారు అనంతరం అంగన్వాడి సెంటర్లో గర్భవతికి అంగన్వాడీ టీచర్ ఆరోగ్య కార్యకర్త ఆశలతో శ్రీమంతం చేశారు ఆరోగ్య కార్యకర్త శిల్ప ఆశ తేజ అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి దేవాలయంలో భారీ అన్నదాన కార్యక్రమం

మనుబోలు, స్వర్ణసాగరం :





మనుబోలు గ్రామం లోని చెర్లోపల్లి రైల్వే గేటు సమీపంలో వెలసి ఉన్న శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి ఆలయంలో శని వారం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేశారు. కార్యక్రమాలకు ఉభయ దాతలుగా మనుబోలు గ్రామానికి చెందిన గంధల్ల కృష్ణయ్య, అన్నపూర్ణమ్మ దంపతులు వ్యవహరించారు. అర్చకులు శ్రీనివాసులు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పూజలలో అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# బి.వై.ఎఫ్ కన్వీనర్ శ్రీరామ్ శివ ప్రసాద్ కు ఘన సన్మానం





**కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 4**

కోట మండలం కోటలో శనివారం బహుజన యూత్ ఫోర్స్ నాయకులు కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు.కమిటీ కార్యచరణకు సంబంధించి పలు విషయాలు చర్చించారు.ఈ నేపథ్యంలో బహుజన యూత్ ఫోర్స్ (బి.వై.ఎఫ్) గూడూరు నియోజకవర్గం కన్వీనర్ గా గుణపాడు గ్రామానికి చెందిన అంబేద్కర్ యూత్ సేవా సమితి అధ్యక్షులు ఫౌండర్ అంబేద్కరిస్ట్ శ్రీరామ్ శివప్రసాద్ (శంకర్) ఏకగ్రీవంగా ఎన్నిక అయిన సందర్భంగా కోటలో శనివారం బహుజన యూత్ ఫోర్ ఆధ్వర్యంలో నాయకులు శ్రీరామ్ శివప్రసాద్ ని శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీరామ్ శివప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి గ్రామంలో ప్రతి బహుజనుడికి అర్థమయ్యే రీతిలో తెలియజేసేందుకు సంస్థ ద్వారా కృషి చేస్తానన్నారు.ఏప్రిల్ 11వ తేదీ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి,14వ తేదీ అంబేద్కర్ జయంతి వేడుకలను కోటలో బహుజన యూత్ పోర్స్ ఆధ్వర్యంలో సమాజానికి బహుజన వాదాన్ని చాటి చెప్పే రీతిలో వేడుకలను జరపబోతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దాసరి సుందరం,కర్లపూడి వెంకట రమణయ్య,దార్ల ఏడుకొండలు, కనుపూరు కృష్ణయ్య,మీడియా కోఆర్డినేటర్ పాకంచెన్నకేశవులు, కో కన్వీనర్లు కుదురు సూర్య, మీజూరు మురళి,జోరెపల్లి తేజ, తీపలపూడి హరిబాబు, యర్రబోతు నాగేంద్రబాబు,దాసరి అశోక్ కాంబ్లే,పేర్నాటి చంద్ర ప్రకాష్,పేర్నాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలే ప్రధాన లక్ష్యంగా... పనిచేయండి





**డిసిసి అధ్యక్షులు రమేష్ బాబు**

**శ్రీరంగరాజపురం: స్వర్ణ సాగరం: (ఏప్రిల్ 4 )**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, అలాగే రానున్న ఎన్నికల్లో స్థానిక ఎన్నికలే ప్రధాన లక్ష్యంగా మండల అధ్యక్షు లు, సంస్థాగత కార్యకర్తలు మేల్కొని పనిచేస్తే కాంగ్రెస్ పార్టీ ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అవకాశం ఉంటుంది ని డిసిసి అధ్యక్షు డు, గంగాధర నెల్లూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ రమేష్ బాబు సూచించారు. శనివారం మండలంలో ని స్థానిక ధర్మరాజుల గుడి ఆవరణంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెరగడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. అలాగే ప్రతి మండలం లో మండల పార్టీ అధ్యక్షులు సంస్థాగత కమిటీ నియామకం చేపట్టాలన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తే భవిష్యత్తులో పేదలకు ఉపయోగపడే పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాదముని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సుబ్బరాయుడు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడును వెంటనే రాజీనామా చేయాలి..

**– వైసిపి ఇన్చార్జ్ కృపా లక్ష్మి**

**కార్వేటినగరం : శ్రీరంగరాజపురం సాగరం (ఏప్రిల్ 5 )**





హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగానే కాకుండా, తిరుమల కొండపై సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు పై వెంటనే కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని జి డి నెల్లూరు వైసీపీకి సమన్వయకర్త కృపా లక్ష్మి డిమాండ్ చేశారు. కార్వేటి నగరంలో శనివారం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో సమన్వయకర్త కృపా లక్ష్మి మాట్లాడుతూ టీటీడీ చరిత్రలోనే ఇంతటి దిగజారుడుతనం, మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించిన బిఆర్ నాయుడును టీటీడీ చైర్మన్ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మహిళలపై అరాచకం, దౌర్జన్యం దాడులు ఎక్కువయ్యాయని, ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో అడుగడుగునా అవినీతి, రాజ్యం ఏలుతున్నాయని, ఎక్కడా అభివృద్ధి కనబడలేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ కార్యాలయంలో అడుగడుగున లంచాలు, అవినీతి జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. జగనన్న గతఐదేళ్ల పాలనలో తీసుకువచ్చిన పరిశ్రమలు ప్రాజెక్టులను తీసుకువచ్చా అని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు శేఖర్ రాజు పద్మనాభరెడ్డి, మాజీ సర్పంచ్ ధనుంజయ్ వర్మ, నాయకులు పట్నం ప్రభాకర్ రెడ్డి, కృష్ణ యాదవ్ వైస్ ఎంపీపీ కార్తీక్ రెడ్డి , లోకనాథం రెడ్డి, ఇవి చందు రాజు, పట్టాభి రెడ్డి ఆకుల గోపి, మునికృష్ణ, రాజారెడ్డి, మురగయ్య, ధన శేఖర్ వర్మ, శివ ప్రకాష్ మొదలియార్, ఎర్రబ్బ, మోహనమ్మ , మైనారిటీ నాయకుడు తౌకిర్ ఖాన్ రఫీ, ఆరు మండలాలకు చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ మోటారు దొంగలను పట్టుకున్న గ్రామస్తులు

**పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 4.**





మండలంలోని ఆర్లపాడు గ్రామంలో అర్ధరాత్రి సమయంలో విద్యుత్ మోటార్ చోరీ చేసి తీసుకెళ్తుండగా స్థానికులు గుర్తించి ఇద్దరు దొంగలను పట్టుకున్నారు. స్థానికుల సమాచారం మేరకు ఆర్లపాడు గ్రామానికి చెందిన మణికిరి సతీష్ కు చెందిన వ్యవసాయ మోటర్ ను ఇద్దరు వ్యక్తులు అపహరించుకుని వెళుతుండగా స్థానికులు గుర్తించి పట్టుకున్నారు. పట్టుబడిన ఇద్దరు దొంగలతో పాటు వ్యవసాయ మోటార్ను కూడా పోలీసులుకు అప్పగించినట్లు స్థానికులు తెలిపారు.

# మాజీ ఎం ఎల్ ఏ సర్పంచులకు క్షమాపణ చెప్పాలి...

**తెదేపా బుచ్చి రూరల్ అధ్యక్షులు బెజవాడ జగదీష్ డిమాండ్..**

**కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 4:**



వైకాపా మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి సర్పంచులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షులు బెజవాడ జగదీష్ డిమాండ్ చేశారు. శనివారం జరిగిన క్రికెట్ పోటీల కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

**అవకాశవాద రాజకీయాలకు నిలువుటద్దం:**నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి రాజకీయ ప్రస్థానం వెన్నుపోట్లు, పార్టీ ఫిరాయింపులతో కూడుకున్నదని జగదీష్ విమర్శించారు. గతంలో నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి రాజకీయంగా ఆదరిస్తే, ఆయనకే వెన్నుపోటు పొడిచి లక్ష్మీపార్వతి పెట్టిన పార్టీలోకి వెళ్లారని గుర్తు చేశారు. అక్కడ పార్టీ ఓడిపోగానే మళ్ళీ చంద్రబాబు వద్దకే వచ్చారని ఎద్దేవా చేశారు. 2009లో తెదేపా తరపున గెలిచిన కేవలం 100 రోజుల్లోనే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన చరిత్ర ప్రసన్నకుమార్ రెడ్డిదని మండిపడ్డారు.

**సర్పంచులపై వ్యాఖ్యలు హాస్యాస్పదం:**రాజకీయాలను భ్రష్టుపట్టించిన వ్యక్తులు.. నేడు సర్పంచుల సన్మాన కార్యక్రమంలో రాజకీయ విలువల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అపారమైన రాజకీయ అనుభవం ఉందని చెప్పుకునే మాజీ ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులైన సర్పంచులను తక్కువ చేసి మాట్లాడటం సరికాదని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**అవినీతి రహిత పాలన అందిస్తున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి:**కోవూరు నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని జగదీష్ కొనియాడారు. గత పాలనలో ఉన్న కమీషన్లు, పర్సంటేజీల సంస్కృతికి స్వస్తి పలికి, అవినీతి రహితంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నార్తురాజుపాలెం ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి..

**?కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 4:**



ఈ నెల 2వ తేదీతో రాష్ట్రవ్యాప్తంగా సర్పంచుల పదవీ కాలం పూర్తి కావడంతో, నార్తురాజుపాలెం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా కొడవలూరు మండల తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమెను నార్తురాజుపాలెంకు చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తువ్వర ప్రవీణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్‌కు ఆయన పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాభివృద్ధిలో ప్రత్యేక అధికారులు కీలక పాత్ర పోషించాలని, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కళ్యాణ్ అభయ ఫౌండేషన్ అధినేత కళ్యాణ్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణి





**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. ఏప్రిల్ 4**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలో ఎండాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించాలని లక్ష్యంగాకళ్యాణ్ అభయ ఫౌండేషన్ అధినేత ఎన్నారై కళ్యాణ్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత మజ్జిగ, మ్యాంగో జ్యూస్ పంపిణీ శిబిరాన్ని ఏర్పాటు చేసి మండల ప్రజలకు మజ్జిగ, మామిడి జ్యూస్ పంపిణి చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండాకాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని, అందువల్ల శరీరాన్ని చల్లగా ఉంచేందుకు మజ్జిగ, పండ్ల రసాలు వంటి పానీయాలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రయాణికులు,కార్మికులు, వృద్ధులు వంటి వారికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని, సమాజానికి సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో, వాన్ని జీవి బాగా అధ్యక్షుడు మాధవ నాయుడు, టిడిపి యువ నాయకుడు భాష్యం వంశీ, ప్రకాష్ నాయుడు, మధు నాయుడు, టిడిపి నాయకుడు, కొండటి టూరు శివ, తులసి రామ్, చెన్నకేశవ నాయుడు, శరత్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రెడ్డబోయిన శంకర్ పుట్టినరోజు వేడుకలు



**స్వర్ణసాగరం డోర్నకల్ ఏప్రిల్ 04**

డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు ముదిరాజ్ మహా సభ మండల ఉపాధ్యక్షులు రెడ్డబోయిన శంకర్ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించరు.పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాల సుమేర్ జైన్ ఇంటి వద్ద పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి పలువురు శుభాకాంక్షలు అందుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు బీమానబోయిన సత్యనారాయణ, ప్రవీణ్ బాబు దాసరి నాని యాదవ్,అశ్వక్, బట్టి విజయ్, సర్వేయ్య, నరేందర్,భద్రం,గోపయ్య, తదితరులు పాల్గొన్నారు

# మాజీ సీఎం జగన్ ఫోన్ ద్వారా పరామర్శ

**పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 4.**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శనివారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి సతీమణి కామిరెడ్డి ప్రభావతమ్మను ఫోన్ ద్వారా పరామర్శించారు. స్వర్ణముఖి నది లో భారీ యంత్రాలతో చేస్తున్న ఇసుక తవ్వకాలను అడ్డుకోవడంతో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా తో పాటు మరో 22 మంది పై అక్రమంగా కేసులు బనాయించారు. వీరిలో సత్యనారాయణ రెడ్డిని మరో 12 మందిని అరెస్టు చేసి నెల్లూరు సబ్ జైలుకు రిమాండ్ కు తరలించారు. ఈ క్రమంలోనే సత్యనారాయణ రెడ్డి పై మరో రెండు కేసులు బనాయించి ఇటీవల రెండు రోజులు పోలీస్ కస్టడీకి తీసుకున్నారు. పోలీసు కస్టడీ అనంతరం తిరిగి రిమాండ్ కు పంపించారు. దాంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి సతీమణి ప్రభావతమ్మకు ఫోన్ ద్వారా పరామర్శించి ధైర్యంగా ఉండమని మళ్లీ మంచి రోజులు వస్తాయని తెలియజేసినట్లు ఆమె వెల్లడించారు.

# క్రిస్టియన్ సోదరి సోదరలకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన వైకాపా నాయకుడు రాజేష్

**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. ఏప్రిల్ 4**



ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని బంగారు పాల్యం మండలంలోని క్రిస్టియన్ సోదరీ సోదరులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన కరిడివారిపల్లి వైకాపా నాయకుడు రాజేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సత్యాన్ని అంతం చేయాలని ప్రయత్నించిన ప్రతిసారి అది ఏదో ఒక రూపంలో తిరిగి జన్మిస్తూనే ఉంటుందని అదే ఈస్టర్ మనకు నేర్పిన పాఠమని మరణం పై విజయం సాధించి లోకానికి వెలుగును పంచిన క్రీస్తు పునర్దర్శనమే మనందరికీ నిరీక్షణ ఈ ఈస్టర్ మీ జీవితంలో సరికొత్త ఆశలను నిలపాలని కోరుకుంటూ క్రైస్తవ మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు

# ఐదుకోట్ల ఆంధ్రుల ఆకాంక్ష అమరావతి

**కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 4:**



: ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటు ఉభయసభల్లో బిల్లు ఆమోదం చేయించడం ప్రజాస్వామ్యానికి గొప్ప విజయమని తెదేపా సీనియర్ నాయకులు వింజం రామా నాయుడు తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘంలోని తెదేపా ఆధ్వర్యంలో గాంధీనగర్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం ముందు అమరావతి రైతులకు సంఘీబావంగా దీపాలు శనివారం వెలిగిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న భారతప్రధాని నరేంద్రమోదీ, ఈ విజయం కోసం అలుపెరగని పోరాటం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి కృతజ్ఞత లు తెలిపారు. కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వ అభివృద్ధి కి పెద్దపీట వేస్తూ నిధులు మంజూరు చేయడం సం తోషదాయకమన్నారు. అమరావతి నిర్మాణంలో ఏపీ మళ్లీ ప్రగతిపథంలో పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉసురు పాటి ప్రసాద్, దశరథ్, చెంబేటి ప్రసాద్, రవీంద్ర, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ సోదర సోదరీమణులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన టీడీపీనేత జలీల్ అహ్మద్

**కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 4**



యేసుక్రీస్తు మరణాన్ని జయించి తిరిగి లేచిన ఈ పవిత్ర దినం, క్రైస్తవ సోదర సోదరీమణులకు అందరి జీవితాల్లో కొత్త ఆశ, శాంతి,మరియు ఆనందాన్ని నింపాల ని కోరుకుంటున్నానని టీడీపీ నేత షేక్ జలీల్ అహ్మద్ అన్నారు.ఈసందర్భంగా జలీల్ అహ్మద్ మాట్లాడుతూ ఈస్టర్ ఆశీర్వాదాలు మీకు,మీ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ తోడుండాలని ఆశిస్తున్నానని అన్నారు.శిలువ మరణం పొందిన క్రీస్తు మూడో రోజు మరణాన్ని జయించి పునర్జీవనం పొందిన పర్వదినం ఈస్టర్ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు అందరికీ ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

# సాధారణ సర్వసభ సమావేశానికి హాజరైన జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు

**ఐరాల స్వర్ణ సాగరం ఏప్రిల్ 4**



సాధారణ సర్వసభ సమావేశానికి హాజరైన ఐరాల మండలం జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు. ఐరాల మండలం శనివారం చిత్తూరు జడ్పీ హాల్ నందు నిర్వహించిన సర్వసభ సమావేశానికి హాజరై పలు అంశాలపై మాట్లాడిన జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ సర్కార్

**మున్సిపల్ చైర్మన్ కొండేటి రాజకుమారి**



**స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 04**

డోర్నకల్ 13వ వార్డుకు సంబంధించిన ఆవుదుర్తి రాజశేఖర్ సరస్వతి ల ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం మున్సిపల్ చైర్మన్ కొండేటి రాజకుమారి ప్రారంభించారు. పేదవారికి సొంత ఇల్లు ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సారథ్యంలో మొదటి విడతలో రాష్ట్రంలో మూడున్నర లక్షల ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని రాబోయే మరి కొద్ది రోజుల్లో డోర్నకల్ పట్టణంలో కూడా రెండో విడత ఇందిరమ్మ ఇల్లులు కూడా ఇవ్వబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ మాదా లావణ్య, 13వ వార్డు కౌన్సిలర్ యల్లావుల సువర్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యల్లావుల హరికృష్ణ, నాయకులు కొండేటి హరినాథ్ బాబు, సత్యనారాయణ, వీరభద్రం,సంద్రగిరి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

# హోరిజాన్ పబ్లిక్ స్కూల్ తొలి వార్షికోత్సవం ఘనంగా

**వేటపాలెం**




బాపట్ల జిల్లా వేటపాలెం మండలం రామన్నపేట గ్రామంలోని సాయి నగర్‌లో ఉన్న హోరిజాన్ పబ్లిక్ స్కూల్ తొలి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా పర్చూ రు ఎమ్మెల్యే ఏలూరి సాంబశి వరావు, చీరాల ఎమ్మెల్యే మద్ద లూరి మాలకొండయ్య హాజర య్యారు.కార్యక్రమంలో భాగం గా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా నిర్వహించిన గాంధారి గేమ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఆటలో పాల్గొన్న చిన్నారులతో కలిసి ఎమ్మెల్యేలు కూడా సరదాగా పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.పాఠశాల ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, స్థానికులు పెద్దఎత్తున పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ అతిథులు భవిష్యత్తులో పాఠశాల మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

# యుద్ధం వద్దు విద్యార్థుల శాంతియుత నిరసన

## విజ్ఞాన వేదిక సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో 8 పాఠశాలల్లో నిరసన

**రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 04**

రేణిగుంట పట్టణ వేణుగోపాల పురం ప్రాథమిక పాఠశాలలో ముగింపు కార్యక్రమంరేణిగుంట మండలం లో పలు పాఠశాలల్లో యుద్ధ నిరసన జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్లేకార్డులతో విద్యార్థులు శాంతి ప్రదర్శించారు. బాంబుల మోతకన్నా పిల్లల నవ్వులే మిన్న యుద్ధం వద్దు శాంతి సామరస్యం ముద్దు అణుబాంబు లొద్దు అన్నవస్త్రాలు కావాలి. చిన్నారుల జీవితాలను

ధ్వంసం చేసే యుద్ధం వద్దు లాంటి నినాదాలు ఇచ్చారు. వద్దనండి వద్దనండి యుద్ధాలు వద్దనండి, శాంతి దూతలారు దేశాధినేతలారా, భావి భారతీయులార భరతమాత బిడ్డలారా గానాన్ని సమూహికంగా విద్యార్థులు ఆలపించారు. విజ్ఞాన వేదిక సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో పది రోజుల్లో రేణిగుంట మండలం లో ఎనిమిది పాఠశాలల్లో ఈ నిరసన కార్యక్రమాలు జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర, బాలికల, గిరిజన గురుకుల , ఆర్.సి.ఎం, తారకరామా నగర్ ఉన్నత పాఠశాల్లలో, పాంచాలినగర్, గుంటకట్ట, వేణుగోపాల పురం ప్రాథమిక పాఠశాల్లలో జరిగింది. పిల్లలారా పాపల్లారా చదువుల తోటలొ పిట్టల్లారా, వురుకుల పరుగుల చిరుతల్లారా, ఆటపాటల బుడతల్లారా గంతులు వేసే జింకల్లారా చదువుతో పాటూ లోకం తీరును చూద్దామా !పిల్లలు చూద్దాం తప్పుల ముప్పును ప్రశ్నిద్దామా పిల్లలు ప్రశ్నిద్దాం సరికొత్త ప్రపంచానికి పునాది



వేద్దామా వేద్దాం వేద్దాం మరి నేడు యుద్ధం జరుగుతోంది కదా. ఎందుకోసం యుద్ధం ?ఎవరికోసం యుద్ధం ఎవరికోసం ఎందుకోసం యుద్ధం కావాలా? శాంతి కావాలా? శాంతి శాంతి ద్వేషంతో రగిలిపోవాలా? స్నేహంతో కలిసిమెలిసి వుండాలా? కలిసిమెలిసి వుండాలి పగా? ప్రేమా పి: ప్రేమ ప్రేమ. మౌనంగా వుండాలా? ప్రశ్నించాలా? పిల్లలు ప్రశ్నించాలి మరి యుద్ధం ఎందుకోసం ఎవరికోసం? సకలజనుల సౌభాగ్యం కోసమాకాదు కానే కాదే కొందరి స్వార్థపరుల లాభం కోసమే. బలవంతులు బలహీనులు పై జరిపే దాడి. ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగితే ఎక్కువగా నష్ట పోయేది బాల్యం. బాంబులు పడుతున్నప్పుడు కూలిపోతున్నది కేవలం భవనాలు కాదు. వేలాది చిన్నారుల కలలు, భవిష్యత్తు కూడా. ఉక్రెయిన్, గాజా, ఇరాన్ వంటి ప్రాంతాల్లో కొనసాగుతున్న యుద్ధాలు లక్షలాది పిల్లలను అనాథలుగా, అభాగ్యులుగా మార్చుతోంది. చదువు, ఆరోగ్యం, భద్రత వంటి ప్రాథమికహక్కులు కూడా వారికి అందకుండా పోతున్నాయి. బాలలు యుద్ధాలకు కారణం కాకపోయినా, ప్రతి యుద్ధంలో అత్యధికంగా బాధపడుతున్న వారు పిల్లలే. అందుకే బాలల హక్కులను కాపాడటం అంటే యుద్ధాలు ఆపాలి. శాంతిని కాపాడుకోవాలి. అవునా కాదా పిల్లలూ అవును అవును కాపాడుకోవాలి. యుద్ధం వల్ల మరణించిన పిల్లలకు రెండు నిముషాలు మౌనం పాటించారు. యుద్ధాలు ఎవరికి లాభం ?గంజాయి మాదకద్రవ్యాలు అమ్మేవాడికి లాభాల ధ్యాసే గానీ విద్యార్థులు, యువత పాడైపోతె వాడికి బాధలేనట్లే ముఖ్యంగా ఆయుధాలు తయారు చేసి వ్యాపారం చేసే అమెరికాకు దేశాల మధ్య యుద్ధమో, యుద్ధ భయమో ఉంటే కదా ఆయుధాల అమ్మకం జరిగేది. మనవ సంహారం జరిగితేనేమి, మానవ శ్రమతో నిర్మించిన సమస్తం బుగ్గిపాలైతే నేమి, ప్రకృతి వనరులు నాశనమైతే నేమి? కొందరి లాభం కోసం ఇంతటి దారుణం. ఆయుధాలు తయారు చేయాలా అదే ఖర్చుతో ప్రపంచంలోని అందరికీ నాణ్యమైన చదువులు చెప్పాలా? ఇంకా ఇంధన వనరుల (పెట్రో, ఆయిల్స్) కోసం, ఆధిపత్యం కోసం, అహంకారం తో చేస్తున్న దురాక్రమణ యుద్ధం. యుద్ధం వద్దు శాంతి ముద్దు. పిల్లలు చదువులతో ఆటపాటలతో ఒకరికొకరు తోడుగా-గుర్రం జాషువా చెప్పిన విశ్వ మానవులుగా మారాలి. సహకారమే మన వైఖరిగా సమభావమే మన ఊపిరిగా కొత్త బంగారు లోకం కోసం కలలు కందాం. యుద్దాలే లేని మరో ప్రపంచం కోసం శాంతి గీతాన్ని ఆలపిద్దాం. వద్దనండి వద్దనండి యుద్ధాలు వద్దనండి. ఈ కార్యక్రమాన్ని ఓ వెంకట రమణ, కుప్పుస్వామి, పాఠశాలల , ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వెంకట సుబ్బయ్య, కృష్ణమ్మ, రాధాకృష్ణ, భారతి, గిరిబాబు, కగేంద్ర, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులను ఎస్.సి.,లుగా గుర్తించాలి.

## పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేయాలి

**ఏలూరు స్వర్ణ సాగరం**




దళిత క్రైస్తవులను ఎస్.సి.,లుగా గుర్తించాలని, దీనికి సంబంధించి పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. దళిత క్రైస్తవులను ఎస్.సి., లుగా గుర్తించాలని, సుప్రీం కోర్టు తన తీర్పును పునః సమీక్షించాలని కోరుతూ సిపిఐ ఏలూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం నందు రౌండ్ టేబుల్ సమావేశం జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాను నిరాకరిస్తూ ఇటీవల సుప్రీం కోర్టు వెల్లడించిన తీర్పు రాజ్యాంగ స్ఫూర్తిని, సమానత్వ సూత్రాలను దెబ్బతీసేలా ఉంద న్నారు. స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు దాటిన నేటికీ సామాజిక అంతరాలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవస్థలను నిర్వీర్యం చేశారని, న్యాయ పరిధిలో కూడా ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని వి స్తరిస్తున్నారని విమర్శించారు. పౌరుల ప్రాథమిక హక్కులపై ప్రత్యక్ష దాడి చేస్తూ రాజ్యాంగం లో పొందుపరచిన లౌకికవాద సూత్రాన్ని తుంగలోకి తొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లౌకిక వాదం,మత స్వేచ్ఛ వంటి విలువలను పక్కనపెట్టి మత ఆధారంగా హక్కులను పరిమితం చేయడం రాజ్యాంగ స్ఫూర్తిని వక్రీకరించే చర్యగా ఉందన్నారు. 2007లో జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్టులు దళితులు క్రైస్తవులుగా మారినా, ఇస్లాంలోకి మారినా వారి సామాజిక వివక్షలో ఎలాంటి మార్పు లేదని, 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను సవరించి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని అప్పటి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారని తెలిపారు. నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దళిత క్రైస్తవులకు, ఎస్సీ హోదా కల్పించాలా లేదా అనే అంశంపై సమగ్ర పరిశీలన కోసం జస్టిస్ బాలకృష్ణన్ తో ఒక కమిషన్ 2022లో వేశారని దానికి కాలపరిమితి రెండు సంవత్సరాలు ముగిసి 2026 వచ్చిన ఆ నివేదిక నేటికీ ప్రభుత్వానికి అందలేదని విమర్శించారు. కేవలం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కావాలనే కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. 1950లో రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వులను సవరించి కేంద్ర ప్రభుత్వమే దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కోరుతూ పార్లమెంటులో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. మాజీ శాసనసభ్యులు ఉన్నమట్ల ఎలిజా మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు దళిత క్రైస్తవులకు తీరని నష్టం చేస్తుందన్నారు. న్యాయం అందరికీ సమానంగా ఉండాలని కులాన్ని బట్టి న్యాయం ఉండకూడదన్నారు. సామాజిక అసమానతలు నుండి బయటపడ టం కోసమే గత్యంతరం లేని పరిస్థితులలో మతం మారతారని, ఈ కారణంగా రిజర్వేషన్లు రద్దు చేయడం సరైన చర్య కాదన్నారు. విశ్రాంత జడ్జి అడబాల లక్ష్మీ మాట్లాడుతూ అంటరానితనం స్వాతంత్ర్యానికి పూర్వం నుండి నేటికీ కొనసాగుతుందని, ఇది పోవాలంటే సామాజిక దృక్పథంలో మార్పు రావాలన్నారు. సిపిఎం నగర కార్యదర్శి పంపన రవికుమార్ మాట్లాడుతూ మతం మారితే కులం పోదని, సంస్కరణల పేరుతో రిజర్వేషన్ల ను రద్దు చేయడానికి కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం. సంస్కరణల పేరుతో రిజర్వేషన్లు రద్దు చేస్తే రాబోయే కాలంలో ప్రజలు ప్రత్యేక గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు పునః సమీక్షించాలని కోరుతూ, అలాగే పార్లమెంటులో చట్టం చేయాలని చేసే పోరాటంలో అండగా ఉంటామన్నారు. అరసం జిల్లా అధ్యక్షులు పి.పి శాస్త్రి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు భంగం కలిగేలా ఉందని అభిప్రా య్చ,సమానత్వం వంటి మౌలిక హక్కులకు పరిమితం చేసే ఈ తీర్పును సమగ్రంగా పునః సమీక్షించి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించేలా పార్లమెంటులో చట్ట సవరణ చేయాలన్నారు. రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షత వహించిన సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ నేటి పాలకులు ప్రజల హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులలో మతాల మధ్య విభేదాలను ప్రోత్సహిస్తూ సామాజిక వర్గాల మధ్య అసమానతలను సృష్టించే విధంగా బిజెపి, ఆర్ఎస్ఎస్ విధానాలు ఉన్నాయన్నారు. ఇది కేవలం ఒక కులానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదని రాజ్యాంగ పరిరక్షణ సమానత్వం సామాజిక న్యాయం కోసం ఐకమత్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సెల్ సభ్యులు జిల్లా దళిత నాయకులు మేతర అజయ్, ఎమ్మార్పీఎస్ ఏలూరు జిల్లా నాయకులు కాశీకృష్ణ, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర దళిత నాయకులు పొలిమేర హరికృష్ణ, సిపిఎం ఏలూరు జిల్లా నాయకులు, దళిత నాయకులు, మంచెల్ల ఇస్సాకు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బయ్యారపు రాజేశ్వరరావు, తదితరులు ప్రసంగించారు. సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కోరుతూ, పార్లమెంటులో చట్ట సవరణ చేయాలని రెండు తీర్మానాలు ప్రతిపాదించారు. రౌండ్ టేబుల్ తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఐటీయూసీ ఏలూరు జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు, ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు డి శివకుమార్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు బళ్ల కనకదుర్గారావు, సిపిఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శికురెళ్ళ వరప్రసాద్, సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యవర్గ సభ్యురాలు కొల్లూరి సుధారాణి, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు భజంత్రీ శ్రీనివాసరావు, దళిత సంఘం నాయకులు చింతాటి చంటి, తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టాలి:

## కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి

**బాపట్ల**

బాపట్ల జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిస్థాయిలో అరికట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి తెలిపారు. శనివారం బాపట్ల కలెక్టరేట్‌లో లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భ్రూణ హత్యలను జిల్లాలో పూర్తిగా నిరోధించాలని సూచించారు. గర్భంలో ఉన్న శిశువును పుట్టకముందే నాశనం చేయడం బాధాకరమని, ఇటువంటి చర్యలను ప్రభుత్వం నిషేధించిందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలను అరికట్టేందుకు డికాయ్ ఆపరేషన్లు నిరంతరం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని స్కానింగ్ సెంటర్లపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు.తల్లి గర్భంలోనే శిశువులను హత్య చేయకుండా ఔషధ దుకాణాలపై నిఘా ఉంచాలని, జిల్లాలో ఉన్న సుమారు 500 ఔషధ దుకాణా



లను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి తక్షణమే దాడులు, విచారణలు చేపట్టేలా అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌తో కలిసి తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. చీరాలలో రెండు స్కానింగ్ సెంటర్ల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిశీలించాలని పేర్కొన్నారు. అలాగే ఏఆర్‌టి సరోగసి ఏర్పాటుపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు .సీనియర్ సివిల్ జడ్జి జి. వాణి మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలను అరికట్టేందుకు పాఠ శాల స్థాయిలోనే విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశా లలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు.ఈ సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, డీసీహెచ్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పద్మావతి, కమిటీ సభ్యులు డాక్టర్ రామకృష్ణ , మరియమ్మ, షాడో ప్రతినిధి రాజా సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.




## దుమ్మురేపిన 'రాకాస' ఫస్ట్ డే కలెక్షన్స్
## సంగీత్ శోభన్ హారర్ కామెడీకి పాజిటివ్ టాక్

యంగ్ హీరో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించిన హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ రాకాస థియేటర్లలో మంచి స్పందనను అందుకుంటోంది. విడుదలైన మొదటి రోజే పాజిటివ్ టాక్ సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ నమోదు చేసింది. ప్రీమియర్స్‌తో కలిపి 'రాకాస' చిత్రం వరల్డ్‌వైడ్‌గా సుమారు రూ.5.6 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ఇండియాలో మాత్రమే రూ.2.60 కోట్ల నెట్ కలెక్షన్స్ నమోదు చేసినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. తొలి రోజు థియేటర్లలో 36 శాతం ఆక్యుపెన్సీ నమోదైంది. వీకెండ్ కావడంతో ఈ సినిమా కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. సినిమాకు వస్తున్న స్పందనపై నిర్మాత నిహారిక కొణిదెల ఆనందం వ్యక్తం చేశారు. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ మూవీని ఎంజాయ్ చేస్తున్నారు. ఓవర్సీస్‌లో కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది అని తెలిపారు. ఇటీవల మూవీ టీం సక్సెస్ మీట్ నిర్వహించి విజయోత్సవాలు జరుపుకుంది. ఈ చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహించారు. ప్రధాన పాత్రల్లో సంగీత్ శోభన్, నయన్ సారికతో పాటు గెటప్ శ్రీను, వెన్నెల కిశోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, అన్నపూర్ణ తదితరులు కీలక పాత్రలు పోషించారు. జీ స్టూడియోస్ సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించారు. గ్రామంలో ఉన్న ఓ పాడుబడిన కోటలో వందల ఏళ్లకు ఒకసారి మేల్కొనే రాక్షసుడు కథకు కేంద్రబిందువుగా ఉంటుంది. గ్రామస్తులు నమ్మే ఆచారం ప్రకారం... ఆ రాక్షసుడికి బలి ఇస్తే గ్రామం క్షేమంగా ఉంటుందని విశ్వసిస్తారు. ఈ క్రమంలో హీరో వీరు (సంగీత్ శోభన్)ను కోటలోకి పంపే పరిస్థితి వస్తుంది. అతను ఆ ప్రమాదం నుంచి ఎలా బయటపడతాడు? అతని స్నేహితులు ఎలా సహాయపడతారు? అన్నది కథలో ఆసక్తికరంగా మలిచారు. రాకాస చిత్రం హారర్ -- కామెడీ మిశ్రమంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఫస్ట్ డే నుంచే మంచి వసూళ్లు సాధించిన ఈ సినిమా... వీకెండ్‌లో మరింత జోరు చూపించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# హీరో నుంచి డైరెక్టర్‌గా కిరణ్ అబ్బవరం కొత్త ప్రయాణం...
## 'రియాలిటీ'తో ట్రిపుల్ రోల్‌కు రెడీ!



టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం ప్రస్తుతం కెరీర్‌లో గోల్డెన్ ఫేజ్‌ను ఆస్వాదిస్తున్నారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తన స్థాయిని పెంచుకున్న ఈ హీరో... ఇప్పుడు షాకింగ్ నిర్ణయం తీసుకుని అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఇటీవల 'క', 'కె-ర్యాంప్' సినిమాలతో మంచి విజయాలు అందుకున్న కిరణ్ అబ్బవరం... తన మార్కెట్‌ను గణనీయంగా పెంచుకున్నారు. ఈ విజయాల తర్వాత నిర్మాతలు ఆయనకు రూ.10 కోట్ల వరకు రెమ్యునరేషన్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే ఇలాంటి భారీ ఆఫర్లను పక్కనబెట్టి... తనలోని దర్శకుడిని బయటకు తీసుకురావాలని కిరణ్ నిర్ణయించుకోవడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం జనరేషన్‌కు తగ్గ కథతో 'రియాలిటీ' అనే ప్రాజెక్ట్‌ను సిద్ధం చేసుకున్న కిరణ్ అబ్బవరం... ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం కానున్నారు. గతంలో షార్ట్ ఫిలిమ్స్ చేసిన అనుభవంతో ఇప్పుడు ఫుల్ లెంగ్త్ మూవీకి రెడీ అయ్యారు. ఈ సినిమా మే 2026లో షూటింగ్ ప్రారంభం కానుండగా... దీపావళి కానుకగా నవంబర్‌లో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. కేవలం నటుడిగానే కాదు... నిర్మాతగా కూడా కిరణ్ ఫుల్ బిజీగా ఉన్నారు. తన సొంత బ్యానర్‌లో నిర్మిస్తున్న 'తిమ్మరాజుపల్లె టీవీ' సినిమా ఏప్రిల్ 17న విడుదలకు సిద్ధంగా ఉంది. ఇక వెండితెరతో పాటు డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లపై కూడా తన ముద్ర వేసేందుకు కిరణ్ ప్రయత్నిస్తున్నారు. ప్రముఖ అమెజాన్ ప్రైమ్ వీడియో కోసం రూపొందుతున్న వెబ్ సిరీస్ ద్వారా ఓటీటీ రంగంలోకి అడుగుపెడుతున్నారు. 'రియాలిటీ' సినిమాతో కిరణ్ అబ్బవరం ఒకేసారి నటుడు, దర్శకుడు, నిర్మాతగా మూడు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నిర్ణయం ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా మారే అవకాశం ఉంది. మొత్తానికి, కిరణ్ అబ్బవరం తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్‌కు నాంది పలికే అవకాశం ఉంది. 'రియాలిటీ' సినిమాతో ఆయన దర్శకుడిగా కూడా విజయాన్ని అందుకుంటారా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



## మృణాల్, అడివిశేష్‌లకు సంకెళ్లు, పోలీస్ వ్యాన్‌లో ఎంట్రీ.. 'డెకాయిట్' వినూత్న ప్రమోషన్స్!

టాలెంటెడ్ హీరో అడివి శేష్, బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన క్రేజీ ప్రాజెక్ట్ 'డెకాయిట్' ఈ సినిమా ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ స్పీడ్ పెంచింది. తాజాగా ముంబైలో జరిగిన ఈ సినిమా హిందీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో చిత్రబృందం చేసిన ఒక వినూత్న ప్రయోగం ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

సాధారణంగా సినిమా ఈవెంట్లకు హీరో హీరోయిన్లు ఎంతో స్టైలిష్‌గా కార్లలో దిగుతారు. కానీ, 'డెకాయిట్' టీమ్ మాత్రం ట్రెండ్‌కు భిన్నంగా ప్లాన్ చేసింది. ఈ ఈవెంట్‌కు హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌తో పాటు హీరో అడివి శేష్‌లను ఒక పోలీస్ వ్యాన్‌లో, చేతులకు సంకెళ్లు (ఝఅనఏబటటం) వేసి తీసుకువచ్చారు. బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ఈ చిత్రంలో పోలీస్ పాత్రలో నటిస్తుండగా అతడే మృణాల్‌ని సంకెళ్లతో వ్యాన్ దింపి ఈవెంట్ వేదికపైకి నడిపించుకుంటూ తీసుకువెళ్లారు. మొదట ఇది చూసిన మీడియా ప్రతినిధులు, అభిమానులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. అయితే సినిమా కథాంశం నేర ప్రపంచం, రివెంజ్ డ్రామా చుట్టూ తిరుగుతుండటంతో.. మూవీ థీమ్‌కు తగ్గట్టుగానే ఈ వెరైటీ పబ్లిసిటీ స్టంట్‌ను ప్లాన్ చేశారని తెలిసి అంతా ఊపిరి పీల్చుకున్నారు.



## రామాయణలో మరో పవర్‌ఫుల్ పాత్రలో రణబీర్

భారతీయ ఇతిహాసం 'రామాయణం' ఆధారంగా చాలా సినిమాలు ఇప్పటికే అలరించాయి. ఈ క్రమంలో హిందీలో 'రామాయణ' చిత్రాన్ని నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, లక్ష్మణుడిగా రవి దుబే, హనుమంతుడిగా సన్నీ డియోల్, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. అయితే, ఇటీవల ఈ మూవీ నుంచి విడుదలైన టీజర్ ప్రేక్షకులను మెప్పిస్తుంది. తాజాగా ఈ మూవీ గురించి రణ్‌బీర్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. ఇందులో తను ద్విపాత్రాభినయం చేసినట్లు పేర్కొన్నారు. ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, డీఎన్ఈజీ సంస్థ, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకాలపై భారీ బడ్జెట్‌తో నమిత్ మల్హోత్రా ఈ సినిమాను రెండు భాగాలుగా నిర్మిస్తున్నారు. ఒక వేదికపై రణ్‌బీర్ మాట్లాడుతూ రామాయణ చిత్రంలో శ్రీరాముడి పాత్రతో పాటు పరశురాముడిగా కూడా నటిస్తున్నట్లు ప్రకటించారు. శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశురాముడిగా కూడా నటించే ఛాన్స్ తనకు రావడం నిజంగానే అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఒక నటుడిగా, హావభావాలతో పాటు ఆ పాత్రల వెనుక దాగిన ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకున్నానని తెలిపారు. రామాయణం గురించి పూర్తిగా తెలుసుకునేందుకు సుమారు ఏడాది పాటు సమయం కేటాయించానని ఆయన అన్నారు.